విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

బుధవారం 25 సెప్టెంబరు 2024 8 పేజీలు

ఆక్వా అక్రమ సాగుపై చర్యలు మిధ్యేనా!

జాతీయ హరిత ట్రిబ్యునల్ తీర్పు అమలు జరిగేనా ?

విశాలాంధ్ర - అమలాపురం : ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో తీర ప్రాంతంలో అక్రమంగా తవ్విన ఆక్వా చెరువులను తొలగించాలని జాతీయ హరిత ట్రైబ్యునల్ 2022లో ఇచ్చిన తీర్పును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నేటి వరకు అమలు చేయకపోవడం తీవ్ర విమర్శలకు గురవుతోంది. ఆ తీర్పును సత్వరమే అమలు చేయాలని, అక్రమ ఆక్వా చెరువులను తక్షణమే తొలగించాలని మానవ హక్కుల వేదిక గట్టిగా డిమాండ్ చేస్తోంది. నేటి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రాజోలు, సఖినేటిపల్లి, మలికిపురం మండలాలలో తీర ప్రాంతంలో సాగులో ఉన్న అక్రమ ఆక్వా చెరువులని తొలగించాలని, అక్కడ సాగవుతున్న అక్రమ ఇసుక తవ్వకాలకు అడ్డుకట్ట వేయాలని, వారి మీద చర్యలు తీసుకోవాలని స్థానికులు 2020లో ఎన్జీటీలో కేసు వేయగా, విచారణ చేయమని ట్రైబ్యునల్ వివిధ అధికారులతో ఒక కమిటీని నియమించింది. ఆ కమిటీ నివేదికలో ఈ విషయాలు వాస్తవమే అని తేలాయి. ఆక్వా కల్చర్‌కు సంబంధించి ఈ నివేదిక పేర్కొన్న కొన్ని అంశాలను పరిశీలిస్తే ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో అనధికార ఉప్పు నీటి రొయ్యల సాగు 3200 ఎకరాలలో జరుగుతోంది. అనధికార

చేపల చెరువుల విస్తీర్ణం 7300 ఎకరాలు. ఒకటే ఆక్వా చెరువు పేరు మీద వందల ఎకరాల పొలాలను జత చేసి ఆక్వా వ్యవసాయం చేస్తున్నారు. చెరువుకి, చెరువుకి మధ్య చట్టపరంగా ఉండవలసిన దూరాన్ని పాటించకుండా సాగు చేస్తున్నారు. ఐదు హెక్టార్లకు పైబడి ఉన్న ఏర్పాటు చేయవలసిన మురుగు శుద్ధి యంత్రాలను ఏర్పాటు చేయ కుండా చెరువు మురుగును, పంట కాలువలలోకి, ఏరుల్లోకి వదిలివేస్తున్నారు. ఒక చెరువు మొత్తం విస్తీర్ణంలో కేవలం 60 శాతంలో మాత్రమే సాగు చేయాలి. మిగతా భాగాన్ని మురుగు శుద్ధికి, ఇతరత్రా అవసరాలకి కేటాయించాలి. మొత్తం విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు. రాష్ట్ర మత్స్యశాఖ అధికారుల

▶మిగతా 2లో..

స్వర్ణాంధ్ర సాధనలో భాగస్వామ్యం కావాలి

కలెక్టర్ కె.వెట్రిసెల్వి

విశాలాంధ్ర బ్యూరో-ఏలూరు: స్వర్ణాంధ్ర ఏ2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పన బృహత్తర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి విజ్ఞప్తి చేశారు. మంగళవారం స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్‌కు సంబంధించి తీసుకోవల్సిన చర్యలపై, స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహణ పై జిల్లా అధికారులు, తదితరులతో జిల్లా కలెక్టర్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలతోపాటు

విజ్ఞులు, వివిధ భాగస్వామ్య పక్షాల నుంచి, విభిన్న రంగాల్లో విశిష్ట ప్రతిభ చూపే వ్యక్తులు, సంస్థల తరపున ప్రతినిధులు, విద్యార్థినీ విద్యార్థులు తమ అమూల్యమైన సూచనలు, సలహాలు ఇవ్వడం ద్వారా స్వర్ణాంధ్ర సాధనలో పాలు పంచుకోవాలన్నారు. ముఖ్యమంత్రి ఒక మహోన్నత లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధిచేసే విధానంలో ప్రజల నుంచి అభిప్రాయసేకరణ చేపట్టారన్నారు. అందులో మనజిల్లాలోని అన్ని వర్గాలకు చెందిన వారు స్వచ్ఛందంగా పాల్గొన్నాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన క్యూ ఆర్ కోడ్ ను మీస్మార్ట్ ఫోన్ ద్వారా స్కాన్ చేసి మీపేరు, ఫోన్ నెంబరు, ఇ-మెయిల్ ఇతర వివరాలు పొందుపర్చి అభిప్రాయాలు పంచుకోవాలని కోరారు. పారిశుధ్య కార్మికులకు సంబంధించి ఆయా మున్సిపాలిటీల్లో కార్యక్రమాలను నిర్వహించాలన్నారు.

గిరిజన గ్రామాలను అభివృద్ధి చేయాలి

సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి కృష్ణచైతన్య

విశాలాంధ్ర-కుక్కునూరు: కుక్కునూరు ఏజెన్సీ మండలంలో గిరిజన గ్రామాలను అభివృద్ధి చేసి గిరిజనుల జీవితాల్లో వెలుగు నింపాలని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మండలంలోని గుండుగూడెంలో సీపీఐ గ్రామ నాయకుడు సోడే రాంబాబు అధ్యక్షతన గ్రామశాఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణచైతన్య మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో గిరిజనులు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అభివృద్ధి చెంది కొత్త పుంతలు తొక్కినా.. ఎన్ని ప్రభుత్వాలు మారినా గిరిజనులను పట్టించుకున్న నాథుడే కరువయ్యారని

ఆవేదన వ్యక్తం చేశారు. నేటికీ గిరిజన గ్రామాల్లో కరెంట్, రహదారులు, తాగునీటి వంటి మౌలిక వసతులను కల్పించడంలో కూడా ప్రభుత్వం

▶మిగతా 2లో..

ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలి

విశాలాంధ్ర - రావులపాలెం : రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కె.సత్తిబాబు డిమాండ్ చేశారు. సీపీఐ కొత్తపేట నియోజకవర్గ శాఖ సమావేశం రావులపాలెం ఏఐటీయూసీ కార్యాలయంలో మండల కార్యదర్శి కె.శ్యామ్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. కె. సత్తిబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రీ ఎంబర్స్మెంట్ పై ఇప్పటి వరకు తెలియజేయకపోవడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. వ్యవసాయ అనుబంధ జిల్లా అయిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కొబ్బరి ఆధారిత రైతులకోసం పరిశ్రమ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ద్వారా యువతకు శిక్షణ ఇచ్చి

ఉద్యోగ అవకాశాలు పెంచాలని కోరారు. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ తిరుపతి లడ్డు తయారీలో నాణ్యత లేదని దీక్ష చేపడుతున్న నేపథ్యంలో మత విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు ఉన్నాయని అన్నారు. సమావేశంలో సీపీఐ నాయకులు జి. దాసు, జే ఏసురాజు, శ్యామ్, కె. రామకృష్ణ, జి. రవి, కృష్ణా రెడ్డి, కర్రి రామిరెడ్డి హాజరయ్యారు.

పచ్చదనం, పరిశుభ్రతతో ఆరోగ్యవంతమైన సమాజం

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర-తణుకు: పరిశుభ్రత, పచ్చదనం, దేహదారుఢ్యం ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి దోహదపడతాయని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా మంగళవారం తణుకు నియోజకవర్గ శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 2కె రన్ కార్యక్రమంలో కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగరాణి మాట్లాడుతూ విద్యతో పాటు దేహదారుఢ్యం కూడా

▶మిగతా 2లో..

రూ. 7 లక్షల విలువైన బంగారం స్వాధీనం 3 లో..

జిల్లాలో ఆరుచోట్ల రైల్వే ఓవర్ బ్రిడ్జిలు 8 లో..

రైతులు ఆధునిక పద్ధతులు అవలంబించాలి

విశాలాంధ్ర-లింగపాలెం: ఆధునిక పద్ధతుల ద్వారా వ్యవసాయం చేయడం వల్ల మంచి దిగుబడులు వస్తాయని వీటివల్ల రైతుల ఆర్థిక పరిస్థితి బాగుంటుందని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. లింగపాలెం మండలంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభి చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు,ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు,రైతులు పాల్గొన్నారు.యడవ ల్లి, టి.సి.హెచ్.ఆర్ పాలెంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అవగాహన లేకుండా పంటలు పండించడం వల్ల రైతులు నష్టపోతారని అన్నారు. వాతావరణ పరిస్థితులను బట్టి పంటలు పండించాలని వ్యవసాయ అధికారులు రైతులను కోరారు. వ్యవసాయ రంగంలో అనేక నూతన పద్ధతులు వచ్చాయని ప్రతి రైతు వీటిపై అవగాహన పెంచుకోవాలని వివరించారు. అధికంగా ఎరువులు,పురుగు మందులు వినియోగించడం వల్ల లాభం కంటే నష్టమే ఎక్కువ ఉంటుందని వ్యవసాయ అధికారుల సూచనలను బట్టి వీటిని వినియోగించాలని తెలిపారు. మండలంలో జరిగే పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని అధికారులను రైతులను కోరారు.

సిబ్బంది అందుబాటులో ఉండాలి

విశాలాంధ్ర-పెంటపాడు: ప్రజలకు సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని మండల పరిషత్ ప్రత్యేక అధికారి ఎం.కుమారి తెలిపారు. స్వర్ణాంధ్ర 2047 కార్యక్రమంలో భాగంగా పెంటపాడు మండల పరిషత్ కార్యాలయం సమావేశ భవనంలో ప్రత్యేక అధికారి ఎం.కుమారి మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె స్వర్ణాంధ్ర 2047 సాధనకు చేయవలసిన పనుల గురించి క్రింది స్థాయి అధికారులకు వివరించారు. ఇది మంచి ప్రభుత్వం,మన ఇల్లు-మన గౌరవం కార్యక్రమాల అమలుపై వివరణలు అడిగి తెలుసుకున్నారు.ప్రజలకు వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రజల వద్ద నుండి వారి సలహాలు సూచనలు కూడా తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు, తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిహెచ్.బాలాజీ, డీటీ. ఎన్.వెంకటేశ్వర్లు, ఏఎస్ఓ భార్గవి, మండలస్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రపంచ నదుల దినోత్సవం

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్.సి.సి విభాగం ఆధ్వర్యంలో ప్రపంచనదుల దినోత్సవం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎన్.సి.సి. అధికారి కెవి గణపతిరావు ఆధ్వర్యంలో పాఠశాలలోని ఎన్.సి. సి. విభాగానికి చెందిన క్యాడేట్స్ కు క్విజ్ కాంపిటీషన్ ను ఏర్పాటు చేసారు. 19 ఆంధ్ర బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ అమిత్ పాండే ఆదేశాల మేరకు ప్రపంచ నదుల దినోత్సవ ఆవశ్యకతపై అవగాహన విద్యార్థులలో కలగాలని పాఠశాలలో క్విజ్ కాంపిటీషన్ నిర్వహించారు. విజేతలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. సత్యనారాయణ బహుమతి ప్రదానం చేశారు. విజేతలకు ఆర్మీ అధికారులు హవల్దార్ శివ దర్శన్ నగదు బహు మతులను కూడా పాఠశాల ప్రధానోపాధ్యాయులచే అందజేసారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేయాలి (1వ పేజీ తరువాయి)

విఫలమైందని అన్నారు. గ్రామాలకు వెళ్లాలంటే కాలిబాటలే దిక్కుని,వర్షాకాలం వస్తే మోకాల్లోతు బురదలో గ్రామాలు దర్శనమిస్తాయని వాపోయారు. ట్రైబల్ వెల్ఫేర్ నిధుల ద్వారా గిరిజన గ్రామాలను అభివృద్ధి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో కుక్కునూరు మండలం కార్యదర్శి మైసాక్షి వెంకటాచారి, జిల్లా సమితి సభ్యులు అయితా సురేష్, కూరాకుల బాబూరావు, మండల నాయకులు వర్షా పాపారావు, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్షురాలు వరక శ్యామల తదితరులు పాల్గొన్నారు.

చర్యలు మిథ్యేనా!

(1వ పేజీ తరువాయి)

పర్యవేక్షణ నామమాత్రం. కనీసం వారి దగ్గర ఎంత విస్తీర్ణంలో సాగు జరుగుతున్నది అనే సమాచారం కూడా లేదు. చట్టం ప్రకారం ఇసుక భూములలో రొయ్యల సాగు చేయకూడదు. నిరాటంకంగా సాగుతున్నది. ఊరు నుండి కనీసం 300-500 మీటర్ల దూరంలో మాత్రమే సాగు చేయాలి. ప్రజల సామూహిక అవసరాల కోసం వాడుకునే స్థలాలలో చేయకూడదు. వీటి ఉల్లంఘన కూడా ఉంది. పైన పేర్కొన్నవి కొన్ని అంశాలు మాత్రమే. ఎక్కడ ఉప్పునీటి రొయ్యల సాగు చేయాలి, ఎలా చేయాలి అనే నియమాలు, మార్గదర్శకాలు 2005 నాటి కోస్టల్ ఆక్వాకల్చర్ అథారిటీ చట్టంలో పొందుపరిచారు. అందులో పోటు అల (హై టైడ్ లైన్) నుండి 200 మీటర్ల మధ్య అసలు ఆక్వా చెరువులు తవ్వకూడదు. 200 నుండి 2000 మీటర్ల మధ్యలో తవ్వాలంటే ఈ అథారిటీ అనుమతులు అవసరం. కలెక్టర్ నేతృత్వంలోని జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి కమిటీల ద్వారా ఈ అనుమతులు జారీ చేస్తారు. జారీ చేసేముందు చట్టప్రకారం ఉన్నాయా లేవా అనేది నిర్ధారించుకుని అనుమతులు జారీ చేయాలి. ఇసుక భూములలో, కోస్టల్ రెగ్యులేటరీ జోన్ భూములలో, పంట పొలాల మధ్య, ఊరికి ఆనుకుని ఉన్న పొలాలలో, సామూహిక స్థలాలలో సాగు చేయడానికి అనుమతి లేదు. ఆక్వా రంగంలో చూసిన, నిజ నిర్ధారణలలో ఇవేమీ పాటిస్తున్నట్టు కనిపించలేదు. పంట పొలాల మధ్య చేపల చెరువులు పేరు మీద అనుమతులు తెచ్చుకుని ఉప్పు నీటి రొయ్యల సాగు చేయడం సర్వసాధారణంగా మారింది. సఖినేటిపల్లి మండలం మూలగొంది లాంటి గ్రామాలలో శ్మశానం ఆక్రమించి మరీ రొయ్యల సాగు చేస్తున్న పరిస్థితి ఉంది. ఈ విషయాలను ఎన్జీటీ నివేదిక కూడా రూఢీ చేసింది. ప్రభుత్వం ఉప్పు నీటి రొయ్యల సాగు గురించి చెప్పే లెక్కలకి, క్షేత్ర స్థాయి లెక్కలకి సంబంధం లేదు. ప్రభుత్వం చెప్పే లెక్కల మధ్యే పొంతన లేదు. ప్రభుత్వ ఆక్వా జోనింగ్ లెక్కల ప్రకారం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ఆక్వా సాగు సుమారుగా 39000 ఎకరాలలో ఉంది. ఎన్జీటీ కి జిల్లా మత్స్యశాఖ అందించిన వివరాల ప్రకారం కేవలం చేపల చెరువుల విస్తీర్ణమే 44000 ఎకరాలు. ఉప్పు నీటి రొయ్యల సాగు విస్తీర్ణం 20000 ఎకరాలు. ఇది కూడా వాస్తవమైన సంఖ్య కాదు అనేది పచ్చి నిజం. ఉప్పు నీటి రొయ్యల సాగు పరిస్థితి ఇలా ఉంటే, చేపల చెరువుల గురించి 2020 లో తీసుకువచ్చిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆక్వాకల్చర్ అభివృద్ధి ప్రాధికార సంస్థ చట్టం లో ఉన్న నియమాల ఆధారంగా ఎక్కడ చేపల చెరువులు తవ్వవచ్చో ఇందులో ఉంది. లోతట్టు ప్రాంతాలు, చవుడు భూములు, ఆక్వా చెరువుల మధ్య ఉన్న పొలాలు, వ్యవసాయానికి పనికిరాని భూములు వగైరా లాంటి చోట్ల మాత్రమే చేపల చెరువులు తవ్వాలి. ఇక్కడ కూడా చట్టం అమలు కన్నా చట్ట పరిహాసమే ఎక్కువ జరిగింది. చట్టాన్ని ఉల్లంఘిస్తే ఎటువంటి చర్యలు తీసుకోవాలో కూడా ఈ చట్టంలో ఉంది. ఈ లెక్కన మొదటి చర్య ప్రభుత్వం మీదనే తీసుకోవాలి. తీర ప్రాంతంలో ఉప్పు నీటి రొయ్యల చెరువుల గురించి ఎన్జీటీ 2022 లో తీర్పు ఇస్తే నేటి వరకు అమలు చేయలేదు. దానిని ప్రశ్నిస్తూ 2023 లో వాజ్యదారులు మళ్ళీ ఎన్జీటీని ఆశ్రయించగా, తమ తీర్పుని తక్షణం అమలు చేయమని స్పష్టంగా పేర్కొంది. అలా చెప్పి సంవత్సరం పైన అవుతుంది. అయినా కదలిక లేదు. దానితో ఈ నెల 30 లోపల అమలు చేయకపోతే అధికారుల చర్యలు తీసుకోవాల్సివస్తుంది అని హెచ్చరించింది. స్థానిక ప్రజాప్రతినిధులు కూడా ఈ తీర్పు అమలుకి అడ్డుపడడం బాధాకరం. ఆక్వా జోనింగ్ పటాలను, పత్రాలని గ్రామ సచివాలయాలలో అందుబాటులో ఉంచాలనీ మానవ హక్కుల వేదిక ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీనివాసరావు డిమాండ్ చేస్తున్నారు.

ఆరోగ్యవంతమైన సమాజం

(1వ పేజీ తరువాయి)

అవసరమని తెలియ చెప్పడానికే స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా 2కె రన్ ఏర్పాటు చేశామన్నారు. పరిసరాల పరిశు భ్రతతో పాటు పచ్చదనంతో నిండి ఉండాలన్నారు. విద్యార్థి దశనుండే మంచి అలవాట్లను అలవర్చుకోవాలని తద్వారా మంచి సమాజాన్ని నిర్మించుకోగలుగుతా మన్నారు. తణుకు శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ భారత ప్రధాని సంకల్పంతో ప్రతి ఏటా పరిశుభ్రతా కార్యక్రమాల పేరిట వివిధ కార్యక్రమాలను నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. పచ్చని చెట్లు భవిష్యత్తును నిర్మిస్తాయని, అన్ని పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులకు పరిశుభ్రత వలన కలిగే ప్రయోజనాలపై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం ఇన్చార్జి ఆర్డీఓ, కె.ఆర్.సి.సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ టి.రామ్ కుమార్, తహసిల్దార్ అశోక్ వర్మ, స్థానిక ప్రజాప్రతినిధులు, పట్టణంలోని వివిధ కళాశాలల యాజమాన్యాలు, వారి ప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. మెడికల్ క్యాంపు సందర్శన సందర్భంలో ఆర్డీవో బి.శివన్నారాయణ రెడ్డి, తహసీల్దార్ అశోక్ వర్మ, డిఎంహెచ్వో డాక్టర్ డి.మహేశ్వరరావు, డి సి హెచ్ ఎస్ సూర్యనారాయణ, వైద్యాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు,తదితరులు ఉన్నారు.

ప్రకటన

మహారాజశ్రీ నరసాపురం సివిల్జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

OS 19/2021

వాది : దొమ్మేటి సుబ్బాయమ్మ

VS

ప్రతివాదులు : పోతినేని ముత్యాలమ్మ వగైరా

To
5వ ప్రతివాది
దంపనబోయిన వెంకట సత్యనారాయణ
S/o. (లేటు) ముత్యాలరావు
D.No.2/15, పేరుపాలెం సెంటర్,
పేరుపాలెం సౌత్,
మొగల్తూరు మండలం.

పై నెంబర్ దావాలో ఐదో ప్రతివాది అయిన మీకు ఎన్ని పర్యాయాలు దావా సమన్లు పంపించినప్పటికినీ మీరు సదరు దావా సమన్లు తీసుకొనక కాల యాపన చేయుచున్నందున సదరు దావా సమన్లు మీకు ఈ పేపర్ ప్రకటన ద్వారా అమలు చేయడమైనది. కాబట్టి ది. 4.10.24 సం॥ తేదీని ఉదయం 10.30 ని॥లకు పై కోర్టులో హాజరై మీయొక్క వాదనలను దాఖలు చేసుకో వలెను. లేనియెడల మీకు వ్యతిరేకంగా తీర్మానించబడును.

నరసాపురం
24.9.2024

ఇట్లు
బై ఆర్డర్ ఆఫ్ కోర్టు

గునిశెట్టి శ్రీనివాసరావు
వాదితరపు అడ్వకేట్, నరసాపురం.
Cell : 9553126234

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఇన్చార్జి వైద్యుల నియామకం

విశాలాంధ్ర-లింగపాలెం: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న వైద్యులు ఈనెల 17 నుంచి చేస్తున్న సమ్మె వల్ల రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు లేకపోవటాన్ని పరిశీలించిన ప్రభుత్వ అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. దీనిలో భాగంగా ఏలూరు జిల్లాలో 9 మంది డాక్టర్లను 53 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో విధులు నిర్వహించేందుకు ఆదేశాలు ఇచ్చారు. ఒక్కో డాక్టర్కు నాలుగు నుంచి ఐదు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో విధులు నిర్వర్తించాలని ఆదేశాలు ఇవ్వటంతో ఎంతవరకు రోగులకు వైద్యం అందుతుందనే ప్రశ్న తలెత్తుతోంది. లింగపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి విజయలక్ష్మిని డాక్టర్గా నియమించారు.ఈ పి.హెచ్.సి తో పాటు చనుబండ, ఎర్రగుంటపల్లి, రమణక్కపేట, రాఘవపురంలకు ఈమె ఇన్చార్జిగా ఉంటారు. ధర్మాజీగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఆనంద్కుమార్ను డాక్టర్గా నియమించారు. ఈయనకు చేబ్రోలు, పుళ్ళ, పి.ఎన్.కొలను, గోపన్నపాలెంకు ఇన్చార్జిగా నియమించారు.కే. గోకవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి డాక్టర్గా కల్పనారాయిని నియమించారు. ఈమెకు లక్కవరం, కొయ్యలగూడెం, బయన్నగూడెం, తాడువాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఇన్చార్జిగా నియమించారు. ఒక్కొక్క డాక్టర్కు ఎక్కువ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అప్పగించడం వల్ల విధులు ఎంతవరకు సక్రమంగా నిర్వహిస్తారనే ప్రశ్న తలెత్తుతుంది.

చేతివృత్తిదారులను ప్రోత్సహించండి

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: సొంతంగా హ్యాండ్ మేడ్ ద్వారా తయారు చేసే వారిని ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం అర్బన్ మార్కెట్ను నిర్వ హిస్తుందని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. పట్టణంలోని తాలూకా ఆఫీస్ సెంటర్లో మెప్మా ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటుచేసిన అర్బన్ మార్కెట్ దుకాణాలను ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన దుకాణాలలో సరుకులు కొనుగోలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు తక్కువ ధరకే వస్తువులు రావడంతో పాటు, చేతివృత్తిదారులను ప్రోత్సహించేందుకు అర్బన్ మార్కెట్ ఉపయోగపడుతుందన్నారు. ప్రతి మంగళవారం నిర్వహించే ఈ అర్బన్ మార్కెట్ను తాడేపల్లిగూడెం పరిసర ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ మురళీకృష్ణ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ దినేష్ శంకర్ రెడ్డి

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి సూచించారు. నిట్ విద్యా సంస్థ ప్రాంగణంలో ఈ నెల 17 నుంచి నిర్వహిస్తున్న స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలను అక్టోబర్ 2వ తేదీ వరకు స్వభావ్ స్వచ్ఛత - సంస్కార్ స్వచ్ఛత నినాదంతో నిర్వహించ నున్నారు. దీనిలో భాగంగా మంగళవారం ఇండోర్ స్టేడియం పక్కనున్న క్రీడామైదానంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథి డాక్టర్ దినేష్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య వంతమైన భారతదేశాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్కరూ వ్యక్తగత పరిశుభ్రతను పాటించటంతో పాటు పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యమివ్వాలని సూచించారు. విద్యార్థులు చెత్తాచెదారాన్ని, ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కడబడితే అక్కడ పడేయకుండా తరగతి గదులు, ప్రయోగశాలలు, గ్రంథాలయం, భవన సముదాయాల దగ్గర ఏర్పాటుచేసిన చెత్తబుట్టలలోనే వేయాలని సూచించారు. ముందుగా పలు రకాల మొక్కలను క్రీడా మైదా నంలో నాటారు. ఈ కార్యక్రమంలో డీన్ లు డాక్టర్ టి.కురుమయ్య, డాక్టర్ జీబీ. వీరేష్ కుమార్, అసోసియేట్ డీన్ లు డాక్టర్ కిరణ్ తీపర్తి, డాక్టర్ వి.సందీప్,ఆచార్యులు డాక్టర్ సునీల్, నిట్ ఆసుపత్రి వైద్యాధికారి ధర్మ తేజ ,సాస్ అసిస్టెంట్లు శ్రీనివాస్, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు, పవన్‌వి స్వార్థ రాజకీయాలు

విశాలాంధ్ర-చింతలపూడి: రాష్ట్రంలో స్వార్ధ రాజకీయాల కోసం టీటీడీ లడ్డు నాణ్యత పై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాజీ ముఖ్యమంత్రి జగన్ యావత్ భారత దేశ ప్రజల మనోభావా లను

దెబ్బతీస్తున్నారని సిపిఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య అన్నారు. మంగళవారం రేచర్ల గ్రామ శాఖ సమావేశం చెంచయ్య అధ్యక్షతన జరిగింది. సమావేశంలో పాల్గొన్న కంచర్ల గురవయ్య మాట్లాడుతూ లడ్డు నాణ్యత పై ఎన్.డి.డి.బి. నుంచి జులైలో నివేదిక అందితే ఎందుకు చర్య తీసుకోలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సిబిఐతో విచారణ జరపాలని, ప్రజల్లో అపోహలు తొలగించి వారికి భరోసా ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. 100 రోజులు అభివృద్ధిలో చింతలపూడి మండలంలో ఏ అభివృద్ధి జరిగిందని ఆయన ప్రశ్నించారు. స్థానిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం అయ్యేవరకు దశల వారి ఆందోళనలకు పార్టీ సభ్యులు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో మండల సహాయ కార్యదర్శి తోర్లపాటి బాబు, దొంతా కృష్ణ, శాఖ కార్యదర్శి ఇస్తరాకుల వెంకటేశ్వరరావు,దంతా తిరుప తయ్య, తదితరులు పాల్గొన్నారు.

సమాజాభ్యున్నతికి సామాజిక సేవ

విశాలాంధ్ర- తణుకు: సామాజిక సేవ అనేది ప్రజా చైతన్యాన్ని, బాధ్యతల్ని కలుగజేస్తుందని స్థానిక ఎస్ కె ఎస్ డి మహిళా కళాశాల(డిగ్రీ, పీజీ)ప్రిన్సిపల్ కెప్టెన్ యు ఎల్ సుందరి భాయ్ పేర్కొన్నారు. జాతీయ సేవా పథకం ఆవిర్భావ దినోత్సవం

సంద ర్భంగా మంగళవారం కళాశాలలో ఏర్పాటుచేసిన సభలో సుందరి భాయ్ మాట్లాడారు. విద్యార్థినులకు ఎన్.ఎస్.ఎస్ ప్రాముఖ్య తను, దాని చరిత్రను వివరించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు అనేక విషయముల పట్ల అవగాహన కల్పించడంలో ఎన్.ఎస్.ఎస్ ముఖ్య పాత్ర వహిస్తుందన్నారు. అనంతరం మూడు సంవత్సరాలు విజయవంతంగా ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్‌లో పనిచేసిన జి.రమ్య, రసాయన శాస్త్ర అధ్యాపకురాలిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ కె.వి శ్యామలాదేవి, సిహెచ్ రమేష్ బాబు, ఎన్. ఎస్.ఎస్ వాలంటీర్లు, విద్యార్థినిలు, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

విశాలాంధ్ర - గణపవరం: విద్యార్థులు చదువుతో పాటుగా సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని అందుకు జాతీయ సేవా పథకం ఎంతో తోడ్పాటు నిస్తుందని శ్రీ చింతలపాటి వరప్రసాద మూర్తిరాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి అన్నారు. మంగళ వారం ప్రభుత్వ డిగ్రీ

కళాశాలలో జాతీయ సేవా(ఎన్ ఎస్ ఎస్)దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ప్రిన్సిపల్ అధ్యక్షత వహిస్తూ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో1,2 ఎన్ ఎస్ ఎస్ యూనిట్లు ఉన్నాయని, ఒక్కొక్క యూనిట్లో వంద మంది వలంటీర్స్ చొప్పున మొత్తం 200 మంది జాతీయ సేవా పథకంలో రిజిస్టర్ అయ్యారని, జాతీయ,రాష్ట్ర పోటీ పరీక్షలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్‌కు వెయిటేజ్ మార్క్స్ ఉన్నాయనే సంగతిని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ మధురాజు, ఐ క్యు ఎ సి కో ఆర్డినేటర్ సిహెచ్ చైతన్య, ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ పి ఓ డాక్టర్ జి. వెంకటరమణ మాట్లాడారు.ఈ కార్యక్రమానికి ఆత్మీయ అతిథిగా గణపవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కె. హరి శ్రీమన్నారాయణ విచ్చేసి మాట్లాడారు. కళాశాల నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, డాక్టర్ టి.అక్కిరాజు, కెవి గణేష్ కుమార్, ఎన్‌బిఎన్ బి. శ్రీనివాసరావు, డాక్టర్ జి. వెంకట్రావు,డాక్టర్ జీవీ శారదా దేవి, అధ్యాపక అధ్యాపకేతర బృందం, విద్యార్థిని విద్యార్థులు వలంటీర్లు పాల్గొన్నారు.

రూ.7 లక్షల విలువైన బంగారం స్వాధీనం

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : తాళం వేసి ఉన్న ఇళ్లలో చోరీలకు పాల్పడే ముఠాను నూజివీడు సబ్ డివిజన్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు వారి వద్ద నుండి 170 గ్రాముల బంగారు ఆభరణాలు, 8 కేజీల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం ఏలూరులోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పి కె.ప్రతాప్ శివ కిషోర్ వివరాలు వెల్లడించారు. ఈనెల 19వ తేదీన నూజివీడు టౌన్ లోని ఎంప్లాయీస్ కాలనీలో నివాసం ఉంటున్న వల్లభనేని రామకృష్ణ, కాశీలక్ష్మి అన్నపూర్ణ దంపతులు వ్యక్తిగత పనులు నిమిత్తం బయటకు వెళ్లారు. వీరు ఇంట్లో లేరని తెలుసుకున్న నిందితులైన దెందులూరు మండలం గోపాలపాలెం పంచాయతీ మసీదుపాడు గ్రామానికి చెందిన గురువెందుల వెంకట రమణ,

బొంతు నరేంద్రలు ఇంటి తాళాలు పగలగొట్టి ఇంట్లో ఉన్న 170 గ్రాముల బంగారు ఆభరణాలు, 8 కేజీల వెండి వస్తువులు, రూ.45 వేల రూపాయల నగదు అపహరించి పరారయ్యారు. తిరిగి ఇంటికి వచ్చిన రామకృష్ణ చోరీ జరిగినట్లు గుర్తించి వెంటనే నూజివీడు టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో నూజివీడు సీఐ పీ.సత్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎస్సై ఖాసీం బేగ్ కేసు నమోదు చేసి తన సిబ్బందితో సంఘటన స్థలనికి చేరుకొని దర్యాప్తు ఆరంభించారు. ఈ నేపథ్యంలో నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టగా మంగళవారం నూజివీడు పట్టణంలోని చిన్న గాంధీ సెంటర్లో వాహనాల తనిఖీ చేస్తుండగా అనుమానితులుగా సంచరిస్తున్న వెంకటరమణ, నరేంద్రలను అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా దొంగతనానికి పాల్పడింది వారిని అంగీకరించడంతో వారిరువురిని అరెస్టు చేసి వారి వద్ద నుండి 170 గ్రాములు బంగారం, 8 కేజీల వెండి ఆభరణాలు, రూ.20 వేలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ కిషోర్ వివరించారు. తక్కువ సమయంలో ఎక్కువ మొత్తంలో రికవరీ సాధించిన నూజివీడు టౌన్ సిఐ సత్య శ్రీనివాస్, ఖాసీం బేగ్, కానిస్టేబుల్ రవీంద్ర బాబు, శ్రీనివాసరావు, క్లూస్ ఎస్సై పి.శ్రీనివాసరావు, క్లూస్ టీమ్ హెడ్ కానిస్టేబుల్ బాల రమేశ్, శంకర్రావు, కానిస్టేబుల్ ధర్మరాజులను ఎస్పీ అభినందించారు.

హర్షకుమార్, రాజేష్ వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలి

విశాలాంధ్ర-కాళ్ళ : ఏలూరుపాడు ఫ్లెక్సీ విషయంలో నిజానిజాలు తెలుసుకోకుండా అమలాపురం మాజీ ఎంపీ హర్ష కుమార్, మహా సేన రాజేష్‌లు మాట్లాడటం మాను కోవాలని టిడిపి,జనసేన నాయకులు తీవ్రంగా హెచ్చరించారు. జువ్వలపాలెం గ్రామంలో రఘురామకృష్ణంరాజుకు సంఘీభావంగా టిడిపి మండల అధ్యక్షులు నాగేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ఉండి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపిస్తున్న శాసనసభ్యులు రఘురామ కృష్ణంరాజుపై అనుచిత వ్యాఖ్యలు చేయటం సబబు కాద న్నారు. దళిత సోదరులు నిజం తెలుసు కోవాలని,గత ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ,సబ్ ప్లాన్

ను, అంబేద్కర్ విద్య పేరు మార్చడం దళిత సోదరులు గమనించాలని, సమాజంలో అందరం కలిసి, మెలిసి జీవించాలని వారు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జి నాగేశ్వరరావు, శివబాబు, మంతెన పెద్ద నరసింహులు, ఏరుబండ రామాంజనేయులు, మాజీ ఎంపీపీలు, ఆరేటి వెంకటరత్నం, కట్రేడ్డి శ్రీనివాసరావు, అడ్డాల శివరామరాజు, యాళ్ల రవికుమార్, రాజేష్,సాయి, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

పోలవరం నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తా

విశాలాంధ్ర -పోలవరం : పోలవరం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో నడిపిస్తానని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు.పోలవరం మండలం ఎల్ఎన్ డి పేట పంచాయతీలో మంగళవారం గ్రామసభలో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గం టిడిపి కన్వీనర్, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ తో కలసి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అప్పులు పాలైన రాష్టాన్ని కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో అభివృద్ధి పదంలో నడిపించామని అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పలు హామీలను నెరవేర్చామని, మిగిలినవి త్వరలో నెరవేరుస్తా మని అన్నారు. పోలవరం ప్రాజెక్టు కు సంబంధించి నిర్వాసితులకు పన్నెండు వేల ఏడు వందల కోట్లు పార్లమెంట్ లో ఆమోదం పొందిందని అన్నారు. రానున్న రోజుల్లో

కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో సిసి రోడ్ల నిర్మాణం, నిరుపేదలకు ఇళ్లు, స్కూల్ కాంప్లెక్స్ లు, రహదారుల నిర్మాణం, రైతులకు గిట్టుబాటు ధర, ఎల్ ఎన్ డి పేట లిఫ్ట్ ఇరిగేషన్, వంటి కార్యక్రమాలు చేపట్టి పోలవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో పరుగులు పెట్టిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గం టిడిపి కన్వీనర్, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్,పోలవరం తహసీల్దార్ సాయిరాజు, ఇంచార్జి ఎంపిడిఓ చెరుకూరి శ్రీనివాస్ బాబు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, KOMMIREDDY SRINIVAS (New Name), S/O SUBRAHMANYAM, Previously Called KOMMIREDDY SRINIVASU (Old Name), Resident of D.No: 7-45, Gudalavari Veedhi, Rayakuduru Village, Veeravasaram Mandal, W.G.Dt., I have changed my name from KOMMIREDDY SRINIVASU (Old Name) To KOMMIREDDY SRINIVAS (New Name) for all practical purposes.

CHANGE OF NAME

I, KOMMIREDDY GEETHA KUSUMA KUMARI (New Name), W/O SRINIVAS, Previously Called GUDALA KUSUMA KUMARI (Old Name), Resident of D.No: 7-45, Main Road, Rayakuduru Village, Veeravasaram Mandal, W.G.Dt., I have changed my name from GUDALA KUSUMA KUMARI (Old Name) To KOMMIREDDY GEETHA KUSUMA KUMARI (New Name) for all practical purposes.

ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి చెన్నకేశవులు తెలిపారు. మండ లంలో అచ్యుతా పురం, పొంగుటూరు గ్రామాలలో

బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ఏవో చెన్నకేశవులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ వరి పంటకు ఎండ తెగులు రాకుండా రైతులు ప్లాంట మైసిన్ పిచికారి చేసుకోవాలని తెలిపారు. వ్యవసాయ శాఖ ద్వారా ప్రభుత్వం అమలు చేసే పథకాలను రైతులంతా వినియోగించు కోవాలని అన్నారు. వ్యవసాయ రంగంలో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించడానికి రైతులు సిద్ధం కావాలని అన్నారు రైతులు వ్యవసాయం చేసుకోవడానికి కావలసిన రోట వెల్టర్, కల్టివేటర్స్, స్ప్రేర్స్, తార్పాయిన్లు, రాయితీలతో ఇచ్చే పనిముట్లను వ్యవసాయ శాఖ ద్వారా అందజేయాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో అచ్యుతాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ ఎం.నాగమణి, టిడిపి, జనసేన నాయకులు, రైతులు, వ్యవసాయ శాఖ,వెటర్నరీ శాఖ, మార్కెటింగ్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జాతి నిర్మాణంలో భాగం పంచుకోవాలి

విశాలాంధ్ర -భీమవరం: గాంధేయ విధానాలతో గ్రామాల్ని అభివృద్ధి పరచడంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ముందుండాలని, జాతి నిర్మాణంలో భాగస్వాములవ్వాలని సంఘ సేవకులు ఆరేటి ప్రకాష్, వడపు గోపి, ఎం.వి. రామభద్రరాజు,

అరసవల్లి సుబ్రహ్మణ్యం, చెరుకువాడ రంగ సాయి అన్నారు. ఆర్.ఆర్.డి.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ దినోత్సవ వేడుకలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సమాజ సేవలో ముందంజ వేసి నాయకులుగా తయారు కావాలని సూచించారు. తొలుత కళాశాల ప్రిన్సిపాల్ ప్రసూన జాతిపిత మహాత్మాగాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం వివిధ సాంస్కృతిక పోటీలలో విజేతలకు బహుమతులు అందజేసారు. అరసవల్లి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అరసవల్లి సుబ్రహ్మణ్యం పేద విద్యార్థినులకు ఉచిత యునిఫాములు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కాకుమాని శ్రీనివాసరావు, కోఆర్డినేటర్ డాక్టర్ పీ.అరవింద్ స్వామి, డాక్టర్ పి.రాజశేఖర్, డి.నరసింహారావు, డి.సత్యనారాయణ, పీ.అమూల్యారావు, జి.ఉమా మహేశ్వరి, రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు ఆనంద గ్రూప్ రూ.50లక్షల విరాళం

విశాలాంధ్ర -భీమవరం: విజయవాడ వరద బాధితుల సహాయార్థం భీమవరం ఆనంద గ్రూప్స్ రూ.50 లక్షలు, భీమవరం భారతీయ విద్యా భవన్స్ విద్యార్థులు సేకరించిన రూ.15 లక్షలు మొత్తం రూ.65 లక్షల విరాళాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఆనంద గ్రూప్ చైర్మన్ ఉద్దరాజు కాశీ విశ్వనాథ రాజు, జోగి పర్వ, కంతేటి వెంకటరాజు అందచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ దాతలందిస్తున్న సహకారం అద్వితీయమని, విపత్తు సమయంలో దాతలు ముందుకు వచ్చి సహకారాలు అందజేస్తు న్నారని, దాతలను అభినందించారు.కార్యక్రమంలో సమంతపూడి శ్రీరామరాజు, బుద్ధరాజు శివాజీ రాజు, భారతీయ భవన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఏపీ షెడ్యూల్ ట్రై కార్ చైర్మన్‌గా బొరగం శ్రీనివాసులు నియామకంపై హర్షం

విశాలాంధ్ర-జీలుగుమిల్లి : పోలవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి బొరగం శ్రీనివాసులును ఏపీ షెడ్యూల్ ట్రైకర్ చైర్మన్‌గా నియమించడం హర్షించదగ్గ విషయమని ఉభయ పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి, మాజీ జెడ్పీటీసీ గడ్డమణుగు రవికుమార్ అన్నారు. మంగళవారం జీలుగుమిల్లిలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో పలు నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయగా అందులో పోలవరం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి బొరగం శ్రీనివాసులును ట్రై కార్ చైర్మన్‌గా ప్రకటించింది. గత ప్రభుత్వంలో పోలవరం నియోజకవర్గంలో టిడిపి బలోపేతానికి ఎంతో కృషి చేశారని అన్నారు. అభినందనలు తెలిపిన వారిలో టిడిపి మండల అధ్యక్షులు సుంకవల్లి సాయి, జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, పి.అంకంపాలెం ఎంపీటీసీ నాలి శ్రీను, కూటమి నాయకులు సిరి శ్రీను, బుదుపుటి చిరంజీవి తదితరులు ఉన్నారు.

జూద క్రీడలు నిర్వహిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : జూద క్రీడలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్.ఐ. చంద్రశేఖర్ పేర్కొన్నారు. మండలంలో బయ్యనగూడెం గ్రామంలో కోడి పందాలు నిర్వహిస్తున్న నలుగురు వ్యక్తులను, రెండు కోడిపుంజులను, రూ.7,520 నగదు, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనపరచుకున్నట్టు తెలిపారు. కోడిపందాలు నిర్వహిస్తూ పట్టు బడిన వారిని కోర్టులో హాజరు పరచనున్నట్టు ఎస్.ఐ.తెలిపారు.

ప్రకృతి వ్యవసాయం లాభసాటి

విశాలాంధ్ర-టి నరసాపురం: ప్రకృతి వ్యవసాయంతో రైతులకు లాభం చేకూరుతుందని చింతలపూడి వ్యవసాయ సహాయ సంచాలకులు బి. నాగకుమార్ తెలిపారు.వల్లంపట్ల గ్రామంలో వ్యవసాయశాఖ అధికారి బి. సుమలత ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించి వరి, పత్తి, వంగ, జీడి మామిడి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పంటలో దోమపోటుకు తూటికాడ కషాయం బాగా పనిచేస్తుందన్నారు. రైతులందరూ ఈ పంట నమోదులో పంటవివరాలు నమోదు చేసుకోవాలన్నారు. పచ్చిరొట్ట పంట సాగు ద్వారా భూసారాన్ని పెంపొందించొచ్చన్నారు. సూక్ష్మ బిందు సేద్యం సాగుకు ప్రభుత్వం సబ్సిడీ లో డ్రిప్ పరికరాలు అందిస్తుందని రైతులు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ ప్రశాంతి, వి. నీల మణికంఠ, రైతులు పేరుబోయిన శ్రీనివాస్, చవల అప్పలరాజు, శింగంశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకోవాలి

విశాలాంధ్ర-కుక్కునూరు: డిసెంబర్ 26న జరిగే సీపీఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపు కోవాలని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పిలుపునిచ్చారు. సీపీఐ కుక్కునూరు మండల కార్యవర్గ సమావేశం మంగళవారం కుక్కునూరు మండల పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్షురాలు వరకా శ్యామల అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కృష్ణ చైతన్య మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పార్టీ ఆవిర్భావ కార్యక్రమానికి భారీ సంఖ్యలో సిపిఐ శ్రేణులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. పార్టీ ఆవిర్భవించి 99 ఏళ్ళు పూర్తి చేసుకొని డిసెంబర్ 26న 100వ వసంతంలోకి అడుగు పెడుతుందని అన్నారు. అధికారంలో ఉన్న పార్టీలు కూడా పుబ్బులో పుట్టి మబ్బులో కనుమరుగు అవుతున్నాయని, కానీ ఒకసారి కూడా అధికారంలోకి రాకపోయినప్పటికి ప్రజల కోసం నిరంతరం పోరాడుతున్న సీపీఐ ఇప్పటికీ సజీవంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా పీడిత,తాడిత,పేద, బడుగు బలహీన వర్గాల కోసం ఎల్లప్పుడూ పార్టీ నిరంతరాయంగా పోరాడుతుందని,ఆ పోరాటాల్లో మీరందరూ ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి మైసాక్షి వెంకటాచారి,జిల్లా సమితి సభ్యులు కొన్నె లక్ష్మయ్య, అయితా సురేష్,కూరాకుల బాబురావు, వరకా శ్యామల తదితరులు పాల్గొన్నారు.

రైతు సంతోషంగా వ్యవసాయం చేసేలా ప్రత్యేక విధానం

మంత్రి కొలుసు పార్థసారథి

విశాలాంధ్ర-ఆగిరిపల్లి: రాష్ట్రంలోని ప్రతీ రైతు సంతోషంతో వ్యవసాయం చేసేలా ప్రత్యేక విధానాన్ని రూపొందించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకుంటున్నారని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. ఆగిరిపల్లి మండలం సగ్గురులో మంగళవారం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తో కలిసి 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభం చారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వ్యవసాయం, యువతకు ఉపాధికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నారన్నారు.దేశమంతా పట్టణీకరణ, పంటలకు గిట్టుబాటు ధర లభించక పోవడం, తదితర కారణాలతోపాటు వ్యవసాయ పనులలో కూలీల కొరత ఒక కారణంగా వ్యవసాయం వైపు ఎవరూ మొగ్గుచూపడం లేదన్నారు. కౌలు రైతులందరికీ బ్యాంకర్లు రుణ సౌకర్యం కల్పించేలా సాగుచేసే కౌలు రైతుల పేరిట సంవత్సరం పాటు చెల్లుబాటు అయ్యేలా వ్యవసాయ శాఖాధికారులు ధ్రువీకరణ పత్రాన్ని జారీచేస్తారన్నారు. కార్యక్రమంలో నూజివీడు ఆర్డీఓ వై. భవానీశంకరి, వ్యవసాయ శాఖ, పశు సంవర్ధక జేడీ లు హబీబ్ భాషా, డా. నెహ్రు బాబు, ఉద్యానవనాల శాఖ డిడి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

రూ. 297 కోట్లతో రోడ్ల అభివృద్ధి

విశాలాంధ్ర-ఆగిరిపల్లి: దెబ్బతిన్న రోడ్లను 297 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖమంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. ఆగిరిపల్లి మండలంలో రూ.35.10 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్ల పనులకు మంత్రి మంగళవారం శంఖుస్థాపనలు చేశారు. ఆగిరిపల్లి మండలం సగ్గూరులో రూ.8.5 లక్షలతో యాదవుల బజార్ వద్ద నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ గత ప్రభుత్వం రహదారి అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందని, రాష్ట్రంలో ఎక్కడచూసినా గోతులు పడిన రోడ్లు, అటువంటి రోడ్లపై ప్రయాణాలతో ప్రజలు నానా ఇబ్బందులు పడేవారన్నారు. రవాణా, రహదారులు బాగుంటేనే అభివృద్ధికి బాటలు పడతాయన్నారు. వర్షాలు పూర్తిగా తగ్గిన తరవాత నుండి రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టి, త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించినట్టు మంత్రి చెప్పారు. అనంతరం కొమ్మూరు గ్రామంలో రూ. 12 .05 లక్షలతో, వట్టిగుడిపాడు గ్రామంలో రూ.14. 55 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్ల పనులకు మంత్రి పార్థసారథి శంఖుస్థాపన చేశారు .కార్యక్రమంలో నూజివీడు ఆర్డీఓ వై. భవానీశంకరి, రహదారులు, భవనాల శాఖ ఎస్ఈ జాన్ మోషే, వ్యవసాయ శాఖ, పశుసంవర్ధక జేడీ లు హబీబ్ భాషా, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ సేవలు అమూల్యం

విశాలాంధ్ర -భీమవరం: సమాజానికి అందుతున్న ఎన్ఎస్ఎస్ సేవలు వెలకట్టలేనివని ఎమ్మెల్యే పులపర్తి రామాంజ నేయులు అన్నారు. ఎన్ఎస్ఎస్ డే పురస్కరించుకుని మంగళవారం ఎమ్మెల్యే పట్టణం లోని ఎన్ఎస్ఎస్ అధికారులను సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతీయ సేవ పథకం ద్వారా చెల్లబోయిన రంగారావు అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు. కార్యక్రమంలో డీఎన్నార్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ చెల్లబోయిన రంగారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గర్భిణీ పౌష్టికాహారం తీసుకోవాలి

విశాలాంధ్ర - గణపవరం: ప్రతి గర్భిణీ పౌష్టిక ఆహారం తీసుకోవాలని ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు అన్నారు. మంగళవారం గణపవరం మండలం సిహెచ్ అగ్రహారం గ్రామంలో పౌష్టికహార మాస ఉత్సవాలలో భాగంగా గ్రామంలో గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ గణపవరం మండలం పిప్పర సెక్టర్ సూపర్వైజర్ సిహెచ్ దుర్గ భవాని, ఏ దబ్బు దబ్బు శ్రీదేవి, ఎం. సాయమ్మ, మేరీ, రత్నకుమారి పాల్గొన్నారు.

ఉంగుటూరు ఎంపీడీవోగా రాజ్ మనోజ్

విశాలాంధ్ర- ఉంగుటూరు :ఉంగుటూరు ఎంపీడీవో గా రాజ్ మనోజ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన పెదవేగి ఎంపీడీవోగా పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ ఎంపీడీవో ప్రేమాన్విత యలమంచిలి ఎంపీడీవోగా బదిలీపై వెళ్లారు. నూతన ఎంపీడీవో రాజ్ మనోజ్ కు బదిలీపై వెళ్లిన ఎంపీడీవో ప్రేమాన్విత పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఉంగుటూరు ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

muthoot HOUSING FINANCE

రిజిస్టర్డ్ ఆఫీస్ : టీసి నం.14/2074-7, ముత్తూట్ సెంటర్, పున్నెన్‌రోడ్, తిరువనంతపురం-695 034, కార్పొరేట్ ఆఫీస్ : 12/ఏ 01, 13వ అంతస్తు, పరిణీ క్రెసెంజో, ప్లాట్ నం.సి38 & సి39, బంద్రా కుర్లా కాంప్లెక్స్-జి బ్లాక్ (ఈస్ట్), ముంబై-400051, ఇ-మెయిల్ ఐడి: authorised.officer@muthoot.com

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఏసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) కింద

ఇందుమూలంగా ఈ కింద పేర్కొనబడిన రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు), హామీదారు(లు)లకు తెలియజేయునది ఏమనగా... సంబంధిత నోటీసులు జారీ చేసిన వ తేదీ నుంచి 60 రోజుల్లోగా తాజా పర్సిన వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులతో పాటు కంపెనీకి బకాయి పడ్డ మొత్తాలను చెల్లించవలసిందిగా ముత్తూట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ("ఎంహెచ్ఎఫ్‌సిఎల్") అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువుకునే సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది. మీకు ప్రత్యామ్నాయ సర్వీసుగా నోటీసు యొక్క ఈ ప్రచురణ. రుణం తిరిగి చెల్లించేందుకు ఎంహెచ్ఎఫ్‌సిఎల్‌కు రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు), హామీదారు(లు)ల ద్వారా ఈ కింద పేర్కొన్న ఆస్తి(లు) హామీగా పెట్టబడినవి.

వ. నం.	రుణగ్రహీత/సహ రుణగ్రహీత/ హామీదారు పేరు/రుణ ఖాతా సంఖ్య	ఎన్‌పీఏ తేదీ	డిమాండ్ నోటీసు తేదీ	బకాయి మొత్తం
1	రుణ ఖాతా సంఖ్య MHFLREFBHI000005002897 1.కొండవీటి సాయికుమార్ 2.కొండవీటి శ్రీనివాసరావు 3. కొండవీటి మూల వేణి అలియాస్ మూలా వేణి కొండవీటి (హామీదారు)	29-ఆగస్టు-2024	21-సెప్టెంబరు 2024	13-సెప్టెంబరు-2024 నాటికి రూ.7,89,348.00/- (ఏడు లక్షల ఎనభైతొమ్మిది వేల రూపాయల మూడు వందల నలభై ఎనిమిది రూపాయలు మాత్రమే)
	హామీగా పెట్టిన ఆస్తి(లు)/స్థిర ఆస్తి(లు) వివరాలు: పశ్చిమగోదావరి జిల్లా, నర్సాపురం సబ్ రిజిస్ట్రార్, నర్సాపురం మండలం, లింగనబోయిన చెర్ల గ్రామం & చామకూరి పాలెం గ్రామ పంచాయతీ, ఆర్ఎస్ నం.97/8లో డి.నం.2-133 ఆర్‌సిసి భవనంతో పాటు 242 చదరపు గజాల విస్తీర్ణపు ఆస్తి మొత్తంగా. హద్దులు: (డాక్యుమెంట్ నం.340/2022 ప్రకారం షెడ్యూల్ ఆస్తి (గిఫ్ట్ సెటిల్‌మెంట్ ఒప్పందం) : తూర్పు: మోపిదేవి సూర్యగంగరాజు స్థలం, దక్షిణం: కొండవీటి నరసింహారావు యొక్క స్థలం, పడమర: కొండవీటి మాణిక్యం స్థలం, ఉత్తరం: కొండవీటి నరసింహారావు స్థలం. హద్దులు: (షెడ్యూల్ ఆస్తి డాక్యుమెంట్ నం.1231/2022 ప్రకారం (సవరణ ఒప్పందం) : తూర్పు: 8 అడుగుల నడకదారి, దక్షిణం: కొండవీటి నరసింహారావుకు చెందిన స్థలం, పడమర: కొంటవీటి మాణిణ్యం స్థలం, ఉత్తరం: కొండవీటి నరసింహారావుకు చెందిన స్థలం.			
	పైన పేర్కొన్న విధంగా రుణగ్రహీత, సహ-రుణగ్రహీత(లు) & హామీదారు(లు) ఎంహెచ్ఎఫ్‌సిఎల్‌కు బకాయి చెల్లించడంలో విఫలమైనట్లయితే పైన పేర్కొన్న హామీగా పెట్టిన ఆస్తిని స్వాధీనం చేసుకునే హక్కు ఎంహెచ్ఎఫ్‌సిఎల్ కలిగియున్నది. మొత్తంగా రుణగ్రహీతల నష్టాలు, ఖర్చు మరియు బాధ్యతలపై చట్ట ప్రకారం కంపెనీకి అందుబాటులో ఉన్న అటువంటి ఇతర చర్యలను తీసుకోబడతాయి. ఎంహెచ్ఎఫ్‌సిఎల్ ముందస్తు అంగీకారం లేకుండా పైన పేర్కొన్న హామీగా పెట్టిన ఆస్తి(లు)ని విక్రయం, లీజు ద్వారా లేదా మరో విధంగా బదలాయించడం నుంచి సర్ఫేసీ చట్టం సెక్షన్ (13) లోని నిబంధనల కింద రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు), & హామీదారు(లు)లను నిషేధించడమైనది.			

ప్రదేశం: పశ్చిమగోదావరి, తేదీ: 25, సెప్టెంబరు, 2024 సం/- అధీకృత అధికారి, ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

జగన్ పాలనలో అన్ని వ్యవస్థలన్నీ చిన్నాభిన్నం

ఎమ్మెల్యే జ్యోతుల

విశాలాంధ్ర - జగ్గంపేట, కిర్లంపూడి : జగన్ పాలనలో అన్ని వ్యవస్థలు సర్వనాశనం అయ్యాయని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు అయిన సంధర్బంగా కిర్లంపూడి మండలం, బూరుగుపూడిలో మంగళవారం ఇది మంచి ప్రభుత్వం ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే నెహ్రూ, జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం వద్ద పౌష్టికాహార మహోత్సవాలను పురస్కరించుకుని సిడిపిఓ పూర్ణిమ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహారం ఎగ్జిబిషన్ ఎమ్మెల్యే తిలకించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ హయాంలో జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర పాలనను గాలికి వదిలేసి, అన్ని వ్యవస్థలు చిన్నాభిన్నం చేసి, రాష్ట్ర సంపద సర్వనాశనం చేశారన్నారు. రాష్ట్ర ప్రజలు నమ్మకంతో కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారని, ఆ ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందించే విధంగా కూటమి ప్రభుత్వం పాలన చేస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ తోట రవి, వైస్ ఎంపీపీ. పాఠంశెట్టి సత్యవతి, సర్పంచ్ ఆశపు రామలక్ష్మి, ఉప సర్పంచ్ పాటంశెట్టి కృష్ణ మూర్తి, టిడిపి నాయకులు, ఎస్వీఎస్ అప్పలరాజు, తోట గాంధీ, చదరం చంటిబాబు, పాఠం శెట్టి రవి, కుంచే తాతాజీ, క్లస్టర్ ఇంచార్జి పాఠం శెట్టి మురళీకృష్ణ, టీడీపీ నాయకులు, జనసేన నాయకులు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నూతన సబ్ రిజిస్ట్రార్ల నియామకం

విశాలాంధ్ర - రాజానగరం,సీతానగరం : నియోజకవర్గంలోని రాజానగరం, సీతానగరం,కోరుకుండ మూడు మండలాలకు సంబంధించి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నూతన సబ్ రిజిస్ట్రార్లు నియమిస్తూ ఏపీ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది.దీనిలో భాగంగా రాజానగరం సబ్ రిజిస్ట్రార్‌గా వి.వెంకటేశ్వర్లు నియామకం అయ్యారు.ఈయన నిడదవోలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నుండి సాధారణ బదిలీపై రానున్నారు.ఇప్పటి వరకు విధులు నిర్వహించిన సబ్ రిజిస్ట్రార్ పిఎస్వివిఎస్ఎస్ వీరభద్రరావు కాకినాడ జాయింట్ సబ్ రిజిస్ట్రార్ -2 కి బదిలీపై వెళ్లనున్నారు. కోరుకొండ మండలం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సబ్ రిజిస్ట్రార్ గా వివిఎన్బి శ్రీనివాస్ భీమడోలు నుండి రానున్నారు. ఇప్పటి వరకు విధులు నిర్వహించిన సబ్ రిజిస్ట్రార్ హెచ్ ఆర్ కే ప్రసాద్ సీతానగరం సబ్ రిజిస్ట్రార్ గా బదిలీపై వెలన్నున్నారు.అలాగే సీతానగరం మండల నూతన సబ్ రిజిస్ట్రార్ గా హెచ్ ఆర్ కే ప్రసాద్ బాధ్యతలు చేపట్టనున్నారు.ఈయన కోరుకొండ మండలం సబ్ రిజిస్ట్రార్ గా సేవలందించి ప్రస్తుతం సాధారణ బదిలీపై వెళ్లనున్నారు.ఇప్పటి వరకు విధులు నిర్వహించిన శ్రీనివాస్ కాకినాడకి వెళ్లనున్నారు. అయితే నూతన సబ్ రిజిస్టర్లు రెండు మూడు రోజుల్లో చార్జి తీసుకోనున్నట్లు సమాచారం.

క్రీడా పోటీల్లో భాష్యం విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - పిఠాపురం : చిత్రాడ జడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో 23 ,24 తేదీలలో 2024 డివిజన్ స్థాయిలో జరిగిన బాలికల , బాలుర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి క్రీడా పోటీలలో పిఠాపురం భాష్యం విద్యార్థులు 21 మంది జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని భాష్యం స్కూల్ ప్రిన్సిపల్ పోలుపర్తి వేణు పత్రిక ప్రకటన ద్వారా తెలియజేసారు. బాలికల విభాగంలో అండర్ 17 కబడ్డీ, కోకో, వాలీబాల్ బ్యాట్మెంటన్, మరియు అండర్ 14 కబడ్డీ, కోకో, బ్యాట్మెంటన్ విభాగాలలో 13 మంది విద్యార్థులు అదేవిధంగా బాలుర విభాగంలో అండర్ 17 కోకో, కబడ్డీ మరియు వాలీబాల్, అదే విధంగా అండర్ 14 విభాగంలో కోకో, బ్యాడ్మింటన్ , చెస్ విభాగంలో 8 మంది జిల్లా స్థాయి పోటీలకు సెలెక్ట్ అయ్యారు. ఎంపిక కాబడిన విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయులైన కృష్ణార్జున, భవానీలను పాఠశాలలో ప్రిన్సిపల్ వేణు, హెచ్ఎం అరుణ అభినందించారు. భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ జోనల్ ఇన్చార్జ్ గోవిందరాజు పిఈటిలను, విద్యార్థులను చరవాణి ద్వారా అభినందనలు తెలియజేశారు.

వంద రోజుల పాలనలో అభివృద్ధికి బాటలు

ఎమ్మెల్యే సత్యానందరావు

విశాలాంధ్ర - రావులపాలెం : అయిదేళ్ళ పాలనలో రైతులను నిండా ముంచిన జగన్ ధాన్యం డబ్బులను చెల్లించకుండా వారి జీవితాలతో ఆడుకున్నారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వందరోజుల్లోనే గత ప్రభుత్వం పెట్టిన బకాయిలను చెల్లించిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం మండలం కొమరాజులంక గ్రామంలో జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యానందరావు, జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్, రాష్ట్ర తెలుగురైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, కెవి సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ రైతుల కష్టాలు తెలుసుకున్న కూటమి ప్రభుత్వం 1675 కోట్ల రూపాయల బకాయిలను విడుదల చేసిందని చెప్పారు. వంద రోజుల పాలనలో అభివృద్ధికి బాటలు వేశామని సత్యానందరావు తెలిపారు. అనంతరం గ్రామంలో జరిగిన స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తుల రాంబాబు, చిలువూరి సతీష్ రాజు, జక్కంపూడి వెంకటస్వామి, గుర్రాల నాగభూషణం, తోట స్వామి, గుర్రాల సుబ్బారాయుడు, గంధం సూరిబాబు, అప్పన రాంబాబు, ఈమని విద్య శంకర్, బిల్లా శ్రీనివాస్, మెండు నాగేశ్వరరావు, గుర్రాల రాజు, అప్పన రమణయ్య, బద్దె యేసు, కొనాల అంబేద్కర్, అంబటి కిషోర్, కంఠంశెట్టి చంటి, చిట్టూరి శ్రీను మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులకు సంపూర్ణ సహాయ సహకారాలు

విశాలాంధ్ర - కొత్తపేట : ఆర్యవైశ్య నాయకులు తలపెట్టే ఏ కార్యక్రమానికైనా తన సంపూర్ణ సహకారాలు అందిస్తానని కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు అన్నారు. మంగళవారం వాడపల్లి శ్రీ వెంకటేశ్వర వాసవి నిత్య అన్నదాన సత్రం, కళ్యాణ మండప నిర్మాణ ట్రస్టు సభ్యులు వాడపాలెం బండారు స్వగృహం వద్ద ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనకు శాలువ, వినాయకుని విగ్రహంతో సత్కరించారు. వాడపల్లిలో తాము నిర్మించబోయే శ్రీ వెంకటేశ్వర వాసవి నిత్య అన్నదాన సత్రం, కళ్యాణ మండపం నిర్మాణానికి సహకరించాలని బండారును సభ్యులు కోరారు. బండారు మాట్లాడుతూ వైశ్యులు అంటే తనకు ఎనలేని గౌరవమని వాళ్లు తలపెట్టే కార్యక్రమాలు అందరికీ ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందజేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ప్రగల్లపాటి కనకరాజు, కంచర్ల బాబి, కంచర్ల కృష్ణమోహన్, కురుప్రోలు వెంకటేశ్వరరావు, మన్యం వర్ధన రావు, మన్యం భాను, యలమర్తి రాంబాబు, ర్యాలీ శ్రీనివాసు, డాక్టర్ పి కృష్ణారావు తదితర నాయకులు పాల్గొన్నారు.

మండల పరిషత్ నిధులతో అభివృద్ధి పనులు

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండల పరిషత్ నిధులతో ఆయా గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులు చేసినట్లు దేవరపల్లి ఎంపీపీ కెవికెదుర్గారావు తెలిపారు . దేవరపల్లి మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీగా బాధ్యతలు చేపట్టి మూడు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేకుకట్ చేసిఅందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ కేవీకే దుర్గారావు మాట్లాడుతూ మండలం ఆయా గ్రామాల్లో సిసి రోడ్లు డ్రైనేజీలు కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం తదితర కార్యక్రమాలు చేసినట్లు ఆయన తెలిపారు. రాబోయే రెండు సంవత్సరాల్లో ప్రభుత్వం ఎంపీ ఎమ్మెల్యే సహకారంతో మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు. ఈ మూడేళ్లు తనకు సహాయ సహకారాలు అందించిన ఎంపీటీసీలు జడ్పిటిసి ఎంపీ ఎమ్మెల్యే అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ కేవీకే దుర్గారావు, ఎంపీడీవో పి ప్రభాకర్ రావు, సూపరింటెంట్ జి శాంతి, మండల పరిషత్ సిబ్బంది, ఎంపీటీసీలు సర్పంచులు సత్కరించారు . ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పొట్టి స్వర్ణలత గోపాలపురం ఏఎంసీ మాజీ చైర్మన్ ఎన్ రాజేంద్ర బాబు, సొసైటీ మాజీ అధ్యక్షులు కవలశ్రీనివాస్, ఎంపీటీసీలు పల్లికొండ రామలక్ష్మి, కామిశెట్టి శిరోమణి, ఎన్ చంద్ర, కే వాణి సత్తి, జగదీశ్వర్ రెడ్డి కె వెంకటరత్నం, మండల కో ఆప్షన్ నెంబర్ అస్మత్ ఉన్నిసా, సర్పంచులు కడిమి వీర కుమారి, బొంత భరత్ బాబు, ఉప సర్పంచ్ వెంకట సతీష్ , మాజీ సర్పంచ్ దోనెల్లి జానకిరామ్, వైసీపీ నేతలు డిగంగాధర్ , పచ్చ రాంగోపాల్ , సురేష్ , అనసూయ సత్తి సాయి , ఈశ్వర్ రెడ్డి , కడిమి రాజుకే ఐమావతి పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు చైర్మన్ నియామకంపై షరీఫ్ హర్షం

విశాలాంధ్ర - కొత్తపేట : వక్ఫ్ బోర్డు చైర్మన్‌గా నెల్లూరుకు చెందిన ముస్లిం నాయకుడు ఎండి అబ్దుల్ అజీజ్ నియామకంపై డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ మీరాన్ షరీఫ్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం పత్రిక ప్రకటనను విడుదల చేస్తూ నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా, నెల్లూరు కార్పొరేషన్ మేయర్ గా ఎంతో సమర్థవంతంగా పనిచేశారని అన్నారు. వక్ఫ్ బోర్డు చైర్మన్‌గా అబ్దుల్ అజీజ్ బోర్డును అభి వృద్ధి పథంలో నడిపిస్తారని షరీఫ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కరాటేలో 'విబ్జియార్స్' విద్యార్థుల సత్తా

విశాలాంధ్ర - ముమ్మిడివరం : కాకినాడ పిఆర్ గవర్నమెంట్ కాలేజీలో జరిగిన మొదటి స్టేట్ లెవెల్ కరాటే కాంపిటీషన్లో ముమ్మిడివరం విబ్జియార్స్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు మెడల్స్ సాధించారు. మెడల్స్ సాధించిన వారిలో మణిదీప్ అభినవ్ గోల్డ్ మెడల్స్, పౌశ్య నదిరా సిల్వర్ మెడల్స్ సాధించినట్లు స్కూల్ కరాటే మాస్టారు రారాజు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను స్కూల్ కరస్పాండెంట్ అండ్ డైరెక్టర్ విష్ణు ప్రియా, సీనియర్ మాస్టర్ పీవీఎస్ఎన్ వర్మ (చంటి రాజు) సిహెచ్ పనసయ్య, జి దాస్, కే శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, సత్తిబాబు విద్యార్థులను భినందించారు.

పాఠశాలకు పూర్వ విద్యార్థి మొక్కలు అందజేత

విశాలాంధ్ర - ఉండ్రాజవరం: మండలంలోని సత్యవాడ గ్రామానికి చెందిన పివి సుబ్బరాజు తమ పాఠశాలకు రూ.25వేల విలువైన మొక్కలను మంగళవారం అందజేసినట్లు సత్యవాడ ఉన్నత పాఠశాల హెచ్ఎం. సూర్యకాంతం తెలిపారు. ప్రస్తుతం అమలు జరుగుతున్న స్వచ్ఛతా హి కార్యక్రమంలో పాలు పంచుకునేలా పాఠశాల ఉపాధ్యాయుడు ఎన్ వి కృష్ణంరాజు ప్రోత్సాహంతో, తమ పాఠశాల పూర్వ విద్యార్థి, హైదరాబాదులో నివాసం ఉంటున్న సుబ్బరాజు తాను చదివిన పాఠశాల ఆహ్లాదకరంగా, పర్యావరణ పరిరక్షణకు పాటుపడేలా ఉండాలనే ఉద్దేశంతో వివిధ రకాల మొక్కలను అందజేశారు. ఉపాధ్యాయులు కుమారస్వామి, పి ఎస్ వి సత్యనారాయణ, విద్యార్థినీ విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలను నాటినట్లు తెలిపారు. ఈ సందర్భంగా దాత సుబ్బరాజు పలువురికి ఆదర్శంగా నిలిచారని ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

గ్యాస్ లీక్‌పై చమురు సంస్థ నష్టపరిహారం చెల్లించాలి

విశాలాంధ్ర - యానాం : కేంద్ర పాలిత ప్రాంతమైన యానాం శివారు దర్యాలతిప్ప గ్రామం సమీపంలోని గౌతమి గోదావరి నదిలో చమురు సంస్థలు వేసుకెళ్లిన గ్యాస్‌పైప్ లైన్ లీకై ప్రజలు భ్రాంతులకు గురయ్యారని ఆ ప్రాంత ప్రజలకు ఎప్పుడు ఏ ప్రమాదం పొంచి ఉందో తెలియదని, ఆ పరిసర ప్రాంతాల్లో ఉన్న అన్ని కుటుంబాల వారికి సంస్థ నష్ట పరిహారం చెల్లించాలని విసికే పార్టీ కార్యదర్శి మోకా బుజ్జి, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మల్లాడి సత్తిబాబు డిమాండ్ చేశారు. స్థానిక దరియాల తిప్ప కళ్యాణ మండపంలో ఓఎన్జిసి ప్రతినిధులు యానాం అధికారులతో కలిసి అక్కడున్న ప్రజలతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఇటీవల జరిగిన గ్యాస్ లీక్ పైప్ లైన్ ప్రమాదంపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనుభవజ్ఞులను తీసుకొచ్చి ఆలీక్‌ని ఆఫ్ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మా ప్రాంతానికి ఈ పైపులైన్ వల్ల ప్రమాదం పొంచి ఉందని, అయితే పైపులైన్ వేసిన సొసైటీ భూములకు సంబంధించిన రైతులకు మాత్రమే పరిహారం అందించిందని, మిగిలిన అన్ని కులాల వారికి ఈ పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈ గ్యాస్ గోదావరిలో లీక్ అవ్వడం వల్ల మత్స్య సంపద మృత్యువాత పడిందని, ఆ ప్రాంతం లో లంగారి కట్టు ఉన్న మత్స్యకారులు తీవ్రంగా నష్టపోయారని వారికి ప్రత్యేక ప్యాకేజీ అందించాలని, ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని సత్తిబాబు కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ దండపాణి, రెవెన్యూ అధికారులు, ఓఎన్‌జీసీ సంస్థ ప్రతినిధులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థులకు రాజ్యాంగంపై అవగాహన

విశాలాంధ్ర- దేవరపల్లి: రాజ్యాంగం ద్వారా విద్య మాత్రం కాకుండా సమాజంపై నైతిక సాంస్కృతిక విలువలు ఏ విధంగా అవగాహన చేసుకోవాలో శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ కిషోర్ వెల్లడించారు. మంగళవారం బాల్యస్వ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు రాజ్యాంగ పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి రాజ్యాంగ పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా 136 మంది విద్యార్థులకు పోటీ నిర్వహించారు . ఈ పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ప్రథమ స్థానం ఎన్ లలిత. ద్వితీయ స్థానం వై విజయ. తృతీయ స్థానం కనీషిత సాధించారు బాలోత్సవ కమిటీ పేమెంట్లోలు సర్టిఫికెట్లు అందజేశారు . ఈ కార్యక్రమంలో ఏజీఎం పార్థసారథి, బాలోత్సవ కమిటీ సభ్యులు ఉండవల్లి కృష్ణారావు, పుల్లూరి వెంకటరత్నం, ఎన్ లలిత విద్యార్థులు పాల్గొన్నారు

స్వయం ఉపాధి యూనిట్ల స్థాపనకు రుణాలు ఇవ్వండి

బ్యాంకర్లకు కలెక్టర్ పిలుపు

విశాలాంధ్ర - అమలాపురం : వ్యవసాయ ఆధారిత ప్రాంతం అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ప్రాథమిక రంగ సెక్టర్‌గా ఉన్న వ్యవసాయం, వాటి అనుబంధ స్వయం ఉపాధి యూనిట్ల స్థాపనకై రుణాల కల్పనలో ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ బ్యాంకర్లకు పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా సంప్రదింపుల కమిటీ, జిల్లాస్థాయి సమీక్షా కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ వార్షిక రుణ ప్రణాళికగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి వివిధ రంగాలకు కలిపి రూ.14, 259 కోట్లు లక్ష్యంగా నిర్దేశించగా జూన్ 30 నాటికి రూ.5,965 కోట్ల మేర రుణాల కల్పనతో సుమారుగా 41.80 శాతం మేర లక్ష్య సాధన జరిగిందన్నారు. ప్రతి బ్యాంకు బ్రాంచి మేనేజర్లు తమకు నిర్దేశించిన వార్షిక రుణ లక్ష్యాలు చేరుకోవాలన్నారు. తొలుత గత సమావేశంలో మినిట్స్ పై తీసుకున్న చర్యలను సమీక్షించారు. పేదరిక నిర్మూలనే ధ్యేయంగా ప్రభుత్వ ప్రాధాన్య పథకాల అమల్లో భాగస్వాములు కావాలని బ్యాంకర్లకు జిల్లా కలెక్టర్ సూచించారు. అత్యంత కీలకమైన వ్యవసాయం, పారిశ్రామిక రంగాలతో పాటు స్వయం ఉపాధి కల్పన పథకాలకు ప్రాధాన్యమివ్వాలని జిల్లా కలెక్టర్ బ్యాంకుల ప్రతి నిధులకు సూచించారు. రుణాల మంజూరుకు సంబంధించిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి అర్హులకు మేలు జరిగేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏజీఎం హనుమకుమారి, యుబిఐ రీజినల్ మేనేజర్ సాయి మనోహర్, డీఆర్డీఏ పీడీ డాక్టర్ శివ శంకర్ ప్రసాద్, ప్రియం వద, జిల్లా వ్యవసాయ అధికారి బోసుబాబు, జిల్లా పశుసంవర్ధక అధికారి వెంకట్రావు, నాబార్డ్ ఏజీఎం స్వామి నాయుడు, జీఎం డీఐసీ ప్రసాద్, వివిధ బ్యాంకుల ప్రతినిధులు జిల్లా అధికారులు హాజరయ్యారు.

గర్భిణికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - అనపర్తి : రైజింగ్ హ్యాండ్స్ ఫర్ హోప్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న బీహార్‌కు చెందిన దుప్పలపూడిలో నివసిస్తున్న నిరుపేద గర్భిణీకి రూ.2 వేలు ఆర్థిక సాయం,25 కేజీల బియ్యం, పౌష్టికాహారం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. స్థానిక స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కీర్తి శేషులు యండమూరి గోపాలకృష్ణ కుటుంబ సభ్యుల సహకారంతో మట్టి బొమ్మలు తయారు చేసి విక్రయించి పేద కుటుంబాలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. నల్లమిల్లి ఆదిరెడ్డి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీయంగా రామకృష్ణ బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర - పెరవలి : పెరవలి మండలం ఏపియంగా బండారు రామకృష్ణ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ ఏపియంగా పనిచేసిన నాగరాజు బదిలీపై పెంటపాడు మండలం ఏపియంగా వెళ్లారు.

మహిళను అగౌరవ పరచిన కేసులో ఐదుగురికి జైలు శిక్ష

విశాలాంధ్ర - రాజోలు : మహిళలను అగౌరవపరచి, గాయపరచిన కేసులో రాజోలు జూనియర్ సివిల్ జడ్జి కె హిమబిందు ఐదుగురు వ్యక్తులకు ఒకదాది జైలు శిక్ష, రెండు వేల రూపాయలు జరిమానా విధిస్తూ మంగళవారం తీర్పు వెల్లడించారని రాజోలు ఎస్ఐ రాజేష్ కుమార్ తెలిపారు. 2019 మార్చి 6వ తేదీన రాజోలు మండలం, సోంపల్లి గ్రామానికి చెందిన మల్లారెడ్డి దుర్గా కాళేశ్వరి అనే మహిళ డ్రైనేజీ విషయంలో గొడవ జరిగి అదే గ్రామానికి చెందిన చింతా వెంకటేశ్వర రావు, చింతా దుర్గ, చింతా కిరణ్, పొన్నమండ విజయలక్ష్మి, పొన్నమండ శ్రీను అనే ఐదుగురు వ్యక్తులు అగౌరవ పరచడంతో పాటు, తనను కొట్టారని రాజోలు పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసింది. బాధితురాలి పిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ ఎమ్ నాగరాజు సెక్షన్ 354, 323 క్రింద కేసు నమోదు చేసి చార్జిషీటు దాఖలు చేశారు. వాదోపవాదాలు అనంతరం నేరం రుజువు కావడంతో ఏ1 టు ఏ5 ముద్దాయిలకు జూనియర్ సివిల్ హిమబిందు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చారు. ఈకేసులో బాధితురాలు తరుపున ఏపీపీ ఎన్ ఆనంద్ వాదించారు. సరైన సాక్షాధారాలు సేకరించి ముద్దాయిలకు శిక్ష పడేలా సహకరించిన కోర్టు కానిస్టేబుల్ అలీని సిఐ నరేష్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

ప్రగతి కళాశాలలో ఎన్ఎస్ఎస్ డే వేడుకలు

విశాలాంధ్ర - గండేపల్లి : మండలంలో సూరంపాలెం ప్రగతి ఇంజినీరింగ్ కళాశాలలోఎన్ఎస్ఎస్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. అధికారంగా 24 సెప్టెంబర్ 1969, ది బర్త్ సెంటనరీ ఇయర్ ఆఫ్ ఫాదర్ ఆఫ్ ది నేషన్ సందర్భంగా కళాశాలలో ఎన్ఎస్ఎస్‌డేని నిర్వహించారు. ఎన్ఎస్ఎస్‌ని స్థాపించిన డాక్టర్ వికెఆర్వి రావుని గుర్తు చేసుకుంటూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు ఈవెంట్ ఆర్గనైజ్ నిర్వహించారు. ఈవెంట్లో ఎన్ఎస్ఎస్ గురించి పదవి విధాలుగా మాట్లాడారు. పోటీలను కూడా నిర్వహించారు. గెలిచిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఎంవి హరినాథ్ బాబు, వైస్ ప్రెసిడెంట్ ఎం సతీష్, కే సత్యనారాయణ, జి నరేష్, రాజశేఖర్ ఫణీంద్ర, ఫణి భాస్కర్ , విద్యార్థులు పాల్గొన్నారు.

రఘురాం, పంతంపై డీజీపీకి పిర్యాదు

విశాలాంధ్ర - అమలాపురం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ ద్వారకా తిరుమల రావుని కలిసి దళిత సమస్యల పై పివి రావు, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పండు అశోక్‌కుమార్ మెమోరాండం సమర్పించారు. రాష్ట్ర కమిటీ సభ్యులు ఇటీవల కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో దళితులపై దాడులు , దళితుల మనోభావాలు దెబ్బతినే విధంగా ప్రజా ప్రతినిధులు, కొన్ని సమూహాలు చేస్తున్న అనైతిక చర్యలపై కఠినంగా వ్యవహరించి దళితుల స్వేచ్ఛా జీవనానికి భరోసా కల్పించవలసిందిగా కోరారు. కులాల మధ్య చిచ్చుపెట్టిన ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు ఇంకా వీడియోలు రిలీజ్ చేస్తూ మతాలను రెచ్చగొడుతూ మాట్లాడుతున్నాడని అలాగే ఏలూరుపాడులో ఉద్యమం చేస్తున్న కోనా జోషఫ్, కోనా రంజిత్‌లను బెదిరిస్తున్నాడని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ రంగరాయ మెడికల్ కళాశాల డా ఉమామహేశ్వర రావు ఘటన పై తదుపరి చర్యలు తీసుకోవాలని డీజీపీని కోరారు. పండు అశోక్ కుమార్ వెంట రాష్ట్ర కార్యదర్శి నాతి శ్రీనివాసరావు, డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు జల్లి శ్రీనివాసరావు, కాకినాడ జిల్లా నాయకుడు మూలే మేఘరాజు పాల్గొన్నారు.

సామాజిక సేవలో భాగస్తులను చేయడమే ఎన్ఎస్ఎస్ లక్ష్యం

విశాలాంధ్ర - ఏలేశ్వరం : విద్యార్థులను సామాజిక సేవలో భాగస్తులను చేయడమే ఎన్ఎస్ఎస్ లక్ష్యమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సునీత అన్నారు. ఎన్ఎస్ఎస్ దినోత్సవం పురస్కరించుకొని విద్యా ర్థులతో కలిసి ఆమె మొక్కలు నాటారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రగడ ప్రయాగమూర్తి మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో 39 సేవా కార్యక్ర మాలు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు నిర్వహించారని అన్నారు. వివిధ విభాగాల్లో సేవలు అందించిన విద్యార్థులు గొంప శ్రీరాం ప్రసాద్, బల్లా శ్రీను, ఎర్రా వీర మణికంఠ, కాసా పరిమళ, జొన్నాడ దుర్గభవాని, డి సత్యనారాయణలకు ఉత్తమ సేవ పురస్కారాలు అందజేశారు.

నవోదయ స్టడీ మెటీరియల్ అందజేత

విశాలాంధ్ర - కరప : నవోదయ పరీక్షకు సిద్ధమవుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంఏ అలీమ్ పేర్కొన్నారు. యండమూరి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం యాజమాన్య కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఎంఈఓ బుల్లి కృష్ణవేణి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించారు. గ్రామ సర్పంచ్ శివ, మాజీ ఎంపీడీవో రాఘవులు, చైర్ పర్సన్ సౌమ్య, సీఆర్పీలు కుమారి, లోవరాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాహనదారులు బాధ్యతగా వ్యవహరించాలి

విశాలాంధ్ర - కొవ్వూరు : రహదారి ప్రమాదాలు నివారించడంలో వాహనదారులు రవాణా శాఖ సూచనలను పాటిస్తూ వాహనాలు నడపాలని, కొవ్వూరు మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ కె.వి శివప్రసాద్ అన్నారు. మంగళవారం కొవ్వూరు పట్టణంలోని రవాణా శాఖ కార్యాలయంలో కొవ్వూరు రవాణా శాఖ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా కె.వి శివప్రసాద్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్‌గా వి ఎల్ ప్రవీణ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ రహదారి ప్రమాదాలు నివారించడంలో వాహనదారులు బాధ్యతగా వ్యవహరించాలని, డ్రైవింగ్ లైసెన్స్ రెన్యువల్ సమకాలంలో చేయించాలని, వాహనాలకు తాత్కాలిక ఇన్సూరెన్సును చేయడం వలన ప్రమాదాలు జరిగినప్పుడు వాహనదారులు తీవ్రంగా నష్టపోతారని, పర్మినెంట్ ఇన్సూరెన్సులు చేయించుకోవాలని తెలిపారు. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కె.వి శివప్రసాద్ కు పట్టణంలోని పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బాల్ అండ్ బ్యాట్ మాన్ ఇండోర్ స్టేడియం అధ్యక్షులు పొట్టు మురళీకృష్ణ,, సభ్యులు కంటమణి రామకిషోర్ రవణ శాఖ సిబ్బంది పాల్గొన్నారు

పోషకాహారం పై అవగాహన

విశాలాంధ్ర - రాజానగరం : జాతీయ సేవా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని పాత వెలుగుబంధం ప్రభుత్వ ఎంపీపీ యూపీ పాఠశాల నుండి గైట్ స్కూల్ ఆఫ్ ఫార్మసీ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ అధికారి షేక్ మీరా పిల్లల్ని ఉద్దేశించి విటమిన్లు కార్బోహైడ్రేట్లు ఆకు కూరలు ప్రోటీన్లు వాటి వల్ల కలిగే లాభాలు వివరించారు. రక్త హీనత కారణాలు, వాటిని ఎలా నివా రించాలి అనే అంశాలు చెప్పారు. బాలల ఆరోగ్యంతో నూతన భారత్ నిర్మిద్దాం అంటూ స్లోగన్లు అందించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వార విపులంగా వివరించారు. అనంతరం ప్రతిజ్ఞ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అఫ్మీ,మహమ్మద్, విద్యార్థులు పాల్గొన్నారు.

వాడపల్లి వెంకటేశ్వర స్వామికి విరాళం



విశాలాంధ్ర - ఆత్రేయపురం : కోనసీమ తిరుమల ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో నూతన అన్న ప్రసాద భవన నిర్మాణానికి దాతలు భారీ విరాళం సమర్పించారు. ఆలయ సమీపంలో నిర్మించనున్న వకుళమాత అన్నప్రసాద భవన నిర్మాణానికి రావులపాలెం వాస్తవ్యులు కటారి రంగరాజు రూ. 1,05,116 విరాళంగా అందజేసారు. ఆలయంలో నిర్వహించే శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వాడపల్లి క్షేత్రంలో రావులపాలెం వాస్తవ్యులు పడాల రామిరెడ్డి సత్యవాణి దంపతులు స్వామివారికి ప్రతిరోజు నిత్య కళ్యాణం జరిపిస్తూ ఇప్పటి వరకు 108 నిత్య కళ్యాణములు జరిపించుకున్నారు. ఈ సందర్భంగా వారికి దేవస్థానం నల్లం చక్రధర్ రావు డిప్యూటీ కమిషనర్, అర్చకులు, సిబ్బంది స్వామి వారి చిత్రపటాలు ఇచ్చి అభినందించారు.

సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర - కాకినాడ : గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులు ఊబిలోకి నెట్టినా ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు కూటమి ప్రభుత్వం గడిచిన వంద రోజుల్లో అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం కాకినాడ నగరంలోని 27, 28 29, 31, 32, 34 డివిజన్లకు సంబంధించి "ఇది మంచి ప్రభుత్వం" ప్రజా వేదికగా కార్యక్రమం స్థానిక సినిమా రోడ్‌లోని అన్నదాన సమాజంలో జరిగింది. నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ మనోహర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ల సొమ్మును పెంచి ఒకటో తారీఖున అందజేశామన్నారు. అలాగే కాకినాడ నగరంలో సుమారు ఐదు అన్న క్యాంటీన్లను ప్రారంభించామని తెలిపారు. పేదల కడుపు నింపే ప్రయత్నం చేశామని ఆయన వెల్లడించారు. గృహ నిర్మాణదారులకు ఉచిత ఇసుక అందజేస్తామని తెలిపారు. అలాగే వచ్చే దీపావళి నాటికి ఉచిత గ్యాస్ సిలిండర్ అందజేస్తామన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వివాదాస్పదమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశామని తెలిపారు. గతంలో పోలీస్ స్టేషన్కు వెళ్లేందుకు ప్రజలు భయపడే వారని, కానీ నేడు నేరుగా పోలీస్ స్టేషన్‌కి వెళ్లి సమస్యలు చెప్పుకునే స్వేచ్ఛ వచ్చిందన్నారు. టిడ్కో గృహ లబ్ధిదారులను జగన్ సర్కారు దారుణంగా మోసం చేసిందని ఇల్లు ఇవ్వకపోయినా వాయిదాలు కట్టిస్తోందని తెలిపారు. కాకి నాడ నగర ప్రజలకు నగరానికి దూరంగా ఉన్న కొమరగిరి లేఅవుట్‌లో ఇళ్ల స్థలాలు ఇచ్చారని, అవి నిర్మాణానికి అనుకూలంగా లేవని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కార్యదర్శి ఏసు బాబు, మేనేజర్ సత్యనారాయణ, టిపిఆర్ఓ శైలజ, మెప్మాసిటీ మిషన్ మేనేజర్ డి వెంకట్రాజు, శానిటరీ సూపర్వైజర్ రాంబాబు, ఇతర భాగాల అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

విశాలాంధ్ర - ఆలమూరు : ఆలమూరు మండలంలోని జొన్నాడ గ్రామంలో 216(ఏ) నెంబరు గల జాతీయ రహదారిపై మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందినట్లు స్థానిక ఎస్సై ఎం అశోక్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని చొప్పెల్ల గ్రామానికి చెందిన వానపల్లి రాజేష్(30), దుళ్ల గ్రామానికి చెందిన వేగిరాజు సీతారామరాజు(36) అనే ఇద్దరు యువకులు ఏపీ 39 ఆర్‌పి 0774 నెంబర్ గల ద్విచక్ర వాహనంపై రావులపాలెం వైపు నుండి తమ స్వగ్రామాలు చేరుకునే తరుణంలో జొన్నాడ ఏటి కొట్టు సమీపానికి వచ్చేసరికి అదే మార్గంలో ఏపీ 39 టీవీ2 5840 నెంబరు గల మత్స్యకారుల వాహనం కపిలేశ్వరం వైపుకు మలుపుతీరుగుచుండగా ద్విచక్ర వాహనదారులు వెనుక నుండి బలంగా ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారన్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మండపేట ఏరియా ఆసుపత్రికి తరలించి, కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

జేఎన్‌టీయూకేలో జాతీయ సేవా పథకం దినోత్సవం

విశాలాంధ్ర - కాకినాడ : జెఎన్‌టియుకె ప్రాంగణంలో మంగళవారం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) ప్రిన్సిపాల్ ఆఫీస్ సెమినార్‌హాలులో జెఎన్‌టియుకె ఎన్ఎస్ఎస్ యూనిట్-1, యుసిఇకె యూనిట్-2, యూనిట్-3ల సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ ఎన్ మోహన్‌రావు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేయగా యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డా జి శ్యామ్‌కుమార్ గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొ ఎన్ మోహన్‌రావు మాట్లాడుతూ జాతీయ సేవా పథకం కూడా విద్యలో ఒక భాగమన్నారు. విద్యతో పాటు ఎన్ఎస్ఎస్ కూడా ముఖ్యమని, ఎన్ఎస్ఎస్‌ను ఆచరణాత్మక విద్యగా భావించాలని విద్యార్థులకు సూచించారు. ఇంజనీరింగ్, ఫార్మశీ విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లుగా విధిగా తమ పేర్లను నమోదు చేసుకోవాల న్నారు. యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డా జి శ్యామ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులను సమాజంలోకి బాధ్యతగా తీసుకువెళ్లేది ఎన్ ఎస్ ఎస్ మాత్రమేనన్నారు. సమాజం పట్ల అవగాహన, బాధ్యత ఉన్న ప్పుడే జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహిస్తారన్నారు. ఈ కార్యక్ర మంలో ఎన్ఎస్ఎస్ యూ నిట్ ప్రోగ్రాం ఆఫీసర్‌లు కె రమణాజీ, ఎంవి ఎస్‌వి కిరణ్మయి, డా పి వీరలక్ష్మి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్‌లు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయంలో కొత్త మెళుకువలను తెలుసుకోవాలి : ఏవో శ్రీరామ్

విశాలాంధ్ర - జగ్గంపేట : వ్యవసాయంలో రైతులు కొత్త మెళుకువలను తెలుసుకోవాలని మండల వ్యవసాయాధికారి రెడ్ల శ్రీరామ్ సూచించారు. మండలంలోని మామిడాడ, నరేంద్రపట్నం గ్రామాల్లో వ్యవసాయ అనుబంధ రంగాల ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ ఓ మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ఈ వ్యవసాయ విస్తరణ కార్యక్రమం ఎంతగానో రైతులకు ఉపయోగపడుతుందన్నారు. ప్రాంతీయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త శర్మ మాటడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో వరిలో ఎండాకు తెగులు ఎక్కువగా ఉందని, దీని నివారణకు మందులు పిచికారి చేయాలని సూచిం చారు. ఈ కార్యక్రమానికి శాస్త్రవేత్తలు రమేష్ బాబు, రోనిక, సీతా రామశర్మ, హార్టి కల్చర్ ఆఫీసర్ లావణ్య, ఫిషరీస్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, సర్పంచులు, ఎంపీటీసీలు, పాల్గొన్నారు.

తిరుపతి లడ్డు అపవిత్రంపై నిరసన

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామంలో తిరుపతి లడ్డు అపవిత్రంపై గ్రామ జనసేన పార్టీ నాయకులు మేడిబోయిన శ్రీను ఆధ్వర్యంలో మంగళ వారం కొత్త రామాలయంలో జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ నాయకత్వంలో నిరసన తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మేడిపోయిన బ్రదర్స్, అంకం ఓం, అంకం సత్య సోమ రాజు, తోరటి వెంకన్న, అమరాది వెంకన్న, వబిలి శెట్టి బాలకృష్ణ, గిద్దం రాంబాబు, జ్యోతుల సూరిబాబు, కోనేపల్లి నాగేశ్వరరావు, చిట్టిబాబు పాల్గొన్నారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర - సామర్లకోట : పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం పొందే అవకాశం ఉన్నందున అందరికి పోషకాహారం అందించే లక్ష్యంగా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పనిచేస్తుందని అంగన్వాడీ సూపర్‌వైజర్ మంగ అన్నారు. పెద్దాపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని సామర్లకోట పట్టణం బ్రౌన్ పేట సెక్టార్ పరిధిలో పోషకాహారా మాసోత్సవాల్లో భాగంగా పోషకాహార ప్రాధాన్యతపై అవహగానా, పోషకాహార ప్రదర్శన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. పరిసర వీదుల్లో పోషకాహార ప్రాధాన్యత, స్వచ్ఛతా హీ సేవాలో భాగంగా పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై నినాదాలిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ పరిధిలోని అంగన్వాడీలు ఎంవి శ్రీలక్ష్మి, శ్యామలదేవి, నాగమణి, శేషు, మాలతి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ప్రత్తిపాడులో పారిశుధ్య కార్మికులకు వైద్య శిబిరం

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : కాకినాడ జిల్లా ప్రత్తిపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో స్వచ్ఛత హి సేవ 2024 శుభ్రత నిజమేనా సేవ అంటూ పారిశుద్ధ కార్మికులకు వైద్య శిబిరం కార్యక్రమాన్ని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు , సేవ పక్షోత్స వాల ఇంచార్జ్ ఉమ్మిడి వెంకట్రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ ప్రధాని మోదీ జన్మదిన పురస్కరించుకుని స్వచ్ఛత సేవ పక్షోత్సవాలు అక్టోబర్ 2 తేదీ గాంధీ జయంతి వరకు నిర్వహిస్తామని తెలియజేశారు. పారిశుధ్య కార్మికుల కుటుంబాల అందరికీ వైద్య సేవలు అందించిచారు. ఈ కార్యక్రమంలో సిహెచ్సి సూపరిండెంట్ డాక్టర్ సౌమ్య మైఖేల్, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు, ప్రత్తిపాడు నియోజక వర్గ కన్వీనర్ సింగిలిదేవి సత్తిరాజు, బిజెపి మండల ఉపాధ్యక్షులు వీరబాబు, రామకుర్తి సూర్యనారాయణ, ఊట భాస్కర్, నానిపల్లి శ్రీనివాస్, కడారి నాగేశ్వరరావు, దొంతం శెట్టి చంద్రశేఖర్, మదినే బాబ్జి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

'పొలం పిలుస్తోంది ' కార్యక్రమం

విశాలాంధ్ర - తాళ్లరేవు : తాళ్లరేవు మండలం పి మల్లవరం పంచాయతీ మూలపొలం గ్రామంలో "పొలం పిలుస్తుంది" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ యన్ విజయకుమార్, కే బాబా రావు, యన్ ప్రశాంతి, వెటర్నరీ డాక్టర్ సుధ, ఎఫ్‌డిఒ డి గోపి, హార్టికల్చర్ బి రామకృష్ణ, తదితర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు వ్యక్త పరిచిన అనేక సమస్యలకు పరిష్కారాలను తెలియజేశారు, రైతులు ఎదుర్కొం టున్న నీటి సమస్యపై ఇరిగేషన్ గుమస్తాను రైతులు నిలదీశారు. ఇంజరం వంతెన నిర్మాణం గురించి, అలాగే సైఫాన్ తూము వద్ద తొట్టె కట్టవలసిన ఆవశ్యకత గురించి రైతులు అధికారులు దృష్టికి తీసుకొని వెళ్లారు. ఈ సందర్భంగా జేడీ విజయకుమార్ మాట్లాడుతూ పంట కాలువ సమస్య తూటు తీయించడానికి ఇరిగేషన్ అధికారులకి పురమాయించామని, వ్యవసాయం కూడా తక్కువ పెట్టబడితో చేసేలా ప్రతీ రైతు కృషి చెయ్యాలి అన్నారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి ధూళిపూడి వెంకటరమణ (బాబి) మాట్లాడుతూ స్వంత వ్యవసాయం చేసుకునే రైతులు కొంత పంటను ప్రకృతి వ్యవసాయంకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

పవన్ కళ్యాణ్ దీక్షకు మద్దతుగా జనసేన వీర మహిళలు దీక్ష

విశాలాంధ్ర - పిఠాపురం : పిఠాపురం నియోజకవర్గం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తిరుపతి శ్రీవెంకటేశ్వర స్వామి వారి ప్రసాదంలో జరిగిన కొన్ని తప్పులకు ప్రాయశ్చిత్త దీక్షకు జనసేన వీర మహిళలు మద్దతుగా దీక్ష చేపట్టారు. పిఠాపురం శాసనసభ్యులు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి వారి ప్రసాదంలో జరిగిన కొన్ని తప్పులకు ప్రాయశ్చిత్త దీక్ష ప్రారంభించారు. పిఠాపురం పట్టణం ఉప్పాడ బస్టాండ్ వద్ద పవన్ కళ్యాణ్‌కు మద్దతుగా ప్రాయశ్చిత దీక్ష ధర్మ కార్యక్రమం జనసేన నాయకులు, జనసేన వీర మహిళలు ఈ దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనసేన వీర మహిళలు మాట్లాడుతూ ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుపతిలో జరిగిన లడ్డు దానిలో జీవ వ్యర్థాలతో లడ్డుకున్న పవిత్రతను నాశనం చేశారని, ఇటువంటి వారిని క్షమించేది లేదని పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు హిందువు లందరూ బయటకు వచ్చి ఒక తాటిపై తమకు జరిగిన అన్యాయంపై పోరాడాలని ఆ నిరసన అందరికీ తెలియజేయాలన్నారు. దీనికి సంఘీభావంగా తాము కూడా పవన్ కళ్యాణ్ లాగే నిరసనకు కూర్చుంటున్నామని, ప్రాయశ్చిత్త దీక్ష జనసేన నాయకులందరూ ఈ దీక్షలో పాల్గొంటామని ప్రతి ఒక్కరు ఈ దీక్షకు మద్దతు తెలుపుతూ ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చెల్లుబోయిన సతీష్, మార్నిడి రంగబాబు, తోలేటి శిరీష, సిహెచ్ వరలక్ష్మి, ఎ కమల, పంతం పద్మశ్రీ, కుక్కల నాగలక్ష్మి, కామిశెట్టి సత్యవేణి, మేడి శెట్టి నాగలక్ష్మి, పిల్లా శివ, బాబి, వీరబాబు, టిడిపి నాయకులు, జనసేన సైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

यूको बैंक UCO BANK (A Govt. of India Undertaking)

డోర్ నం.13-4-12, రామయ్య వీధి, సూర్యారావుపేట, కాకినాడ-533 001. ఫోన్: 0884-2379955, ఇ-మెయిల్: kakina@ucobank.co.in

స్వాధీనత ప్రకటన నిబంధన 8(1) (స్థిరాస్తికొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (నెం.54,2002) కింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002, నిబంధన 3 తో చదువుకునే విధంగా సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను ఉపయోగించి, యూకోబ్యాంక్, కాకినాడ బ్రాంచ్ అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకందారు, రుణగ్రహీత (లు) 1) శ్రీ చీకట్ల సంజీవరావు తండ్రి (లేటు) నాగరాజు, శ్రీమతి చీకట్ల సుశీల భర్త లేటు సి నాగరాజు మరియు శ్రీ చీకట్ల రాజన్‌బాబు తండ్రి లేటు సి నాగరాజు, హెచ్.నం. 2-26, రాఘవేంద్ర నగర్, యండపల్లి (వి), యు.కొత్తపల్లి (ఎం), లోన్ ఎ/సి నం. 19800610114032 & 19800610132395 లకు నోటీసులో ప్రస్తావించబడిన మొత్తం 29-04-2024 నాటికి (29-12-2023 వరకు వడ్డీ సహా) రూ.14,02,476.10/-(పద్నాలుగు లక్షల రెండువేల నాలుగువందల డెబ్బైఆరు రూపాయల పది పైసలు మాత్రమే) లను ఈ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోగా బ్యాంకుకు తిరిగి చెల్లించవలసిందిగా పిల్పుస్తే చేస్తూ తేదీ: 27-05-2024 న డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, తెలిపిన నిబంధనలలో నిబంధన 8 తో చదువుకునే పైన పేర్కొన్న చట్టం సెక్షన్ 13(4) కింద అతడు/ఆమెకు సంక్రమించిన అధికారాలను ఉపయోగించి ఈ కింద వివరించబడిన ఆస్తిని సెప్టెంబరు 21, 2024 న ఈ దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నట్లు రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. ఈ ఆస్తితో ఏటువంటి లావాదేవీ జరుపరాదని మరియు ఆస్తితో లావాదేవీ అయినా రుణ మొత్తం 29-04-2024 నాటికి (29-12-2023 వరకు వడ్డీ సహా) రూ.14,02,476.10/-(పద్నాలుగు లక్షల రెండువేల నాలుగువందల డెబ్బైఆరు రూపాయల పది పైసలు మాత్రమే) + చెల్లింపు పరిపూర్ణమయ్యేవరకు ఒప్పంద రేటు వద్ద భవిష్యత్తు వడ్డీ, వ్యయాలు, యాదృచ్ఛిక ఖర్చులు, చార్జీలు మొదలైనవాటి కొరకు యూకోబ్యాంక్, కాకినాడ బ్రాంచ్ చార్జికి లోబడి ఉండునని ప్రత్యేకించి రుణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది. హామీగా పెట్టిన ఆస్తులను విడిపించుకోడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) యొక్క నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీత'లు మరియు/లేదా హామీదారులను కోరడమైనది.

స్థిర ఆస్తి వివరాలు

కాకినాడ జిల్లా, ఇంతకుమునుపు తూర్పుగోదావరి జిల్లా, పిఠాపురం ఎస్.ఆర్.ఓ., యు.కొత్తపల్లి మండలం, యెండపల్లి గ్రామం, రాఘవేంద్రనగర్ వద్ద ఉన్న గ్రౌండ్ ఫ్లోర్ నందు 968.75 చదరపు అడుగుల నిర్మిత ప్రదేశముతో 352.55 చదరపు గజాల కొలత ఏరియాలో సర్వే నం.159/1లో ప్లాటు నం.15లో నిర్మించిన హెచ్.నం. 2-26 ఆధారంగా గల నివాసిత భవనం ఆస్తి మొత్తంగా. హద్దులు: ఉత్తరం: 12 అడు రోడ్డు-38-0", దక్షిణం: ఇతరుల స్థలం-38-0" తూర్పు : 6అడుగుల రోడ్డు-83-0", పడమర: ప్లాట్ నం.16 మరియు ప్లాట్ నం.17 యొక్క స్థలం, జువ్వల శ్రీనివాస్ - 83-0".

ప్రదేశం : కాకినాడ | తేదీ : 21-09-2024, సం/- అధీకృతఅధికారి, దివి రావు, ఇంపిఎ నం.41657

రైతు సంక్షేమమే ధ్యేయం

– పొలం పిలుస్తుంది కార్యక్రమంలో మంత్రివాసంశెట్టి సుభాష్

విశాలాంధ్ర – రామచంద్రపురం : రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. మంగళవారం రామచంద్ర పురం మండలం వెల్ల గ్రామంలో వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో మంత్రి పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్య లను తెలుసుకుంటూ వాటికి పరిష్కార మార్గాలు చూపుతూ ఎన్డీఏ ప్రభుత్వం ముందుకు సాగుతోం దని పేర్కొన్నారు. ప్రతి మంగళవారం బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహిచనున్నట్లు తెలిపారు. రైతుల సమస్యలకు అన్ని శాఖల సమ క్షంలో పరిష్కార మార్గాలు చూపుతూ వ్యవసా యాన్ని లాభసాటిగా చేయడం పొలం పిలుస్తోంది కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. రైతులు ప్రకృ తి వ్యవసాయం పైపు మొగ్గు చూపాలని సూచిం చారు. ప్రకృతి వ్యవసాయంలో దిగుబడి తక్కువ వచ్చినా, ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు అధిక ధర లభిస్తుందని, వ్యవసాయ ఖర్చు కూడా తక్కు వ ఉంటుందన్నారు. పంట పూర్తయిన తర్వాత వ్యవసాయ క్షేత్రాలను బీడు కింద వదిలేయకుండా నవధాన్యాలను చల్లడం ద్వారా భూమి సారవంత మై తదుపరి పంటకి దిగుబడి ఎక్కువ వస్తుంద న్నారు. రాష్ట్ర ప్రభుత్వం సిఎల్ఎస్ యాప్‌ను రైతు ల కోసం తీసుకొచ్చిందని, ఎటువంటి మందులు వాడాలో, పంట పొలాల్లో ఎటువంటి యాజ మాన్య పద్ధతు లు పాటించాలో శాస్త్రవేత్తలు చెబు తారని తెలిపారు. రైతులకు 50 శాతం రాయితీతో బరకాలు అందిస్తామని పేర్కొన్నారు. రైతులు ఏ రైస్ మిల్లు కు తమ ధాన్యాన్ని అమ్ముకోవాలో వారే నిర్ణ యిం చేలా చర్యలు తీసుకోవాలని అధికా రుల కు సూ చించారు. సమీప పొలాలలోని తెగుళ్ల ను పరి శీ లించి రైతులకు సూచనలు సలహాలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికా రులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ఆరుచోట్ల రైల్వే ఓవర్ బ్రిడ్జిలు

విశాలాంధ్ర – ఉంగుటూరు: మండలంలో ఉంగుటూరు, కైకరం గ్రామాల్లో రైల్వే ఓవర్ బ్రిడ్జిలు (ఆర్ఓబి) నిర్మాణం కోసం మంగళ వారం రైల్వే అధికారులు పరిశీలిం చారు. ఏలూరు జిల్లాలో ఆరు చోట్ల రోడ్డు సేఫ్టీ ప్రాజెక్టు కింద (ఆర్ ఎస్ పి) రైల్వే ఓవర్ బ్రిడ్జిలు నిర్మాణాలు చేపట ్టనున్నామని రైల్వే అధికారులు తెలిపారు. జిల్లాలో ముందుగా ఉంగుటూరు, కైకరం రైల్వే గేట్లు వద్ద ఆర్వోబి నిర్మాణాలపై ప్రాథమికంగా సర్వే చేశారు. ఉంగుటూరు వద్ద ఆర్ ఓ బి నిర్మాణానికి మూడు ప్రతిపాదనలు తయారు చేశారు.రైల్వే సీని యర్ సెక్షన్ ఇంజనీర్ శశి భూషణ్,ఆ శాఖ జేఈలు సాయికుమార్, శ్రీకాంత్ అన్ని శాఖల అధికారులతో ఆర్ఓబి నిర్మాణంపై పరిశీలించారు. రైల్వే గేటు వద్ద రైల్వే స్థలం ఉన్నది,ప్రభుత్వ స్థలం ఎక్కడ నుంచి ఉన్నది, వివరాలును, రికార్డులను వారు పరిశీలించారు. వంతెన కోసం గేట్లు మూసివేస్తే గ్రామస్తులు రాకపోపాలకు మరో ప్రత్యామ్నాయ మార్గం ఉన్నదా, దానివలన ఎలాంటి ఇబ్బందులు ఉంటాయన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు ఇన్చార్జి తహ సిల్దార్ బొడ్డేపల్లి దుర్గాప్రసాద్, ఆర్ అండ్ బి శాఖ, ఆర్డబ్ల్యూఎస్ శాఖ, సర్వే యర్, వీఆర్వోలు, విద్యుత్, పంచాయితీ, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాల గ్రౌండింగ్ పనులు పూర్తి చేయాలి

కలెక్టర్ షణ్మోహన్ సగిలి

విశాలాంధ్ర – కాకినాడ : జిల్లాలో గృహ నిర్మాణాలకు సంబంధించి గ్రౌండింగ్ పనులు పూర్తి చేయడంతో పాటు స్లాబ్ లెవల్, స్లాబ్ వేసిన గృహాలను రానున్న అక్టోబర్ చివరి నాటికి విని యోగంలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ షణ్మో హన్ సగిలి అధికారులను ఆదేశించారు. హౌ సింగ్, జిల్లా ప్రజా పరిషత్, డ్వామా, పంచా యతీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్, సమగ్ర శిక్ష, ఏపీఈడ బ్ల్యూఐ డీసీ, డీఆర్డిఏ శాఖల అధికారులు, పిఠా పురం, గొల్లప్రోలు, యూ.కొత్తపల్లి మండలాల అధికారు లతో మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సమీక్ష నిర్వహించారు. జిల్లాలో గృహ నిర్మాణాల గ్రౌండింగ్ పనులు, 2014–19 కాలం లో ఎన్టీఆర్ గృహాల సర్వే, ఉపాధి హామీ పథకం పని దినాలు, క్లోరినేషన్ ప్రక్రియ, మధ్యా హ్నం భోజనం నాణ్యత ,సంక్షేమ, వసతి గురుకుల పాఠశాలలో ఆర్వో ప్లాంట్స్ ఏర్పాటు అంశాలపై జిల్లా కలెక్టర్ సమావేశంలో చర్చించి ప్రస్తుత పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లా డుతూ పునాది, బేస్మెంట్ లెవ ల్‌లో ఉన్న గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు. ప్రధానంగా స్లాబ్ లెవెల్ ఉన్నా, స్లాబ్ వేసిన గృహాలను అక్టోబర్ చివరి నాటికి మిగిలిన పను లు పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా 2014-19 మధ్యకాలంలో ఎన్టీఆర్ గృహ నిర్మాణాలకు మధ్యలో బిల్లులు ఆగిపోయిన వాటికి సచివాల యం స్థాయిలో సర్వే నిర్వహించి, యాప్‌లో వివ రాలను నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. తక్కువ పురోగతి కనబపరుస్తున్నా మండలాల అధికారు లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సోమ, గురువారాలలో తప్పనిసరిగా సచివాలయం సిబ్బంది తమ పరిధి లోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యత తనిఖీ చేసి నివేదిక పంపించాలన్నారు. సమావేశంలో జిల్లా గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్వీవి సత్యనారాయణ, డ్వామా పీడీ ఎ వెంకటలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధి. కారి రమేష్, ఏపీఈడబ్ల్యూఐడీసీ ఈఈ వెంకట రమణ రాజు, డీఆర్డీఏ పీడీ కె శ్రీరమణి, జేడీ్పీ ఇ న్చార్జి సీఈఓ పి నారాయణమూర్తి, పంచాయతీ రాజ్ ఎస్ఈ మల్లిఖార్జున రావు, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులు, మండల అధికారులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు

విశాలాంధ్ర – అత్తిలి: శ్రీలంకలో కమ్యూనిస్టుల విజయం స్ఫూర్తితో సీపీఐ శ్రేణులు ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యే యంగా శక్తి వంచన లేకుండా శ్రమించి పార్టీ బలోపేతా నికి కృషి చేయాలని సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు పిలుపునిచ్చారు. మంగళవారం అత్తిలి రిక్షా స్టాండ్ వద్ద జరిగిన సీపీఐ తణుకు ఏరియా సమితి సమావేశంలో భీమారావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లా డుతూ శ్రీలంకలో పాలకుల అవినీతి, స్వార్థపూరిత పాలనతో ఆదేశం తీవ్ర సంక్షో భానికి గురైన పరిస్థితుల్లో సంక్షోభాల నివారణ నీతివంతమైన పాలన కమ్యూ నిస్టులతోనే సాధ్యమని భావించి ఆదేశ ప్రజలు కమ్యూనిస్టులకు పట్టం కట్టారన్నారు. నేడు మన దేశంలోను అధికారమే ధ్యేయంగా ఆచరణ సాధ్యం కాని హామీలతో అధికారం చేపట్టి, ఇచ్చిన హామీల అమలుకు విపరీతంగా అప్పులు తెచ్చి కోలుకోని రీతిలో తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేస్తున్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మనదేశంలోను కమ్యూనిస్టులకు పట్టం కట్టే పరిస్థితులు ఉత్పన్నం కాక తప్పద న్నారు. ప్రభుత్వాలు ఇచ్చిన హామీల అమలుకు రైతాంగం, వ్యవసాయ కూలీలు, కార్మికులు, శ్రమజీవులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి చేయాలని భీమారావు కోరారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బొద్దాని నాగరాజు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిస్వార్థంగా పనిచేసేది కమ్యూనిస్టు లేనన్నారు. సీపీఐ తణుకు ఏరియా కన్వీనర్ టి.అప్పలస్వామి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు , త్రాగునీరు లాంటి మౌ లిక వసతుల కల్పన కు,రైతులు, వ్యవ సాయ కూలీలు, చేతివృత్తి దారులు ఎదు ర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయడం ద్వారా సీపీఐ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. సీపీఐ ఏరియా సమితి సభ్యుడు జక్కుల వెంకట్రావు అధ్యక్షతన జరి గిన ఈ సమావేశంలో నాయకులు పెంటయ్య, నరసింహమూర్తి పాల్గొన్నారు.

ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండండి

ఎస్పీ సూచన

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : ఇటీవల కాలంలో ఆన్లైన్లో రకరకాల మోసాలు, బెదిరిం పులకు పాల్పడుతూ సొమ్ములు వసూలు చేయడానికి సైబర్ నేరగాళ్లు అనేక అక్రమ మార్గాలు అన్వేషి స్తున్నారని, ఇటువంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఏలూరు జిల్లా ఎస్పీ కే.ప్రతాప్ శివ కిషోర్ ప్రజలకు సూచించారు. మంగళవారం ఏలూరులోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మట్లాడుతూ సైబర్ నేరగాళ్లు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నేరాలకు పాల్పడడం మితిమీరిందన్నారు. ఇందులో భాగంగా ఫేస్బుక్, వాట్సాప్, ఇంస్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో అందుబాటులో ఉన్న ఫోటోలను, వీడియోలను సేకరించి వాటిని మార్ఫింగ్ చేయడం లేదా డి ఫేక్ చేసి డబ్బులు డిమాండ్ చేస్తున్నారన్నారు.వాస్తవానికి ప్రముఖులు నిధులు సేకరణకు ఎటువంటి మెసే జులు పంపరని అందువల్ల ప్రజల కూడా అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూ చించారు. ఇటువంటి సైబర్, ఆన్లైన్ మోసాలకు గురైన బాధి తులు వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయాలని చెప్పారు. జిల్లా అధికారులు, రాజకీయ నాయకులు పేర్లతో నిధులు సేకరణకు పంపించే మెసేజ్‌లకు స్పం దించకుండా పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు.

జిల్లా స్థాయి పోటీలకు బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు

విశాలాంధ్ర – సామర్లకోట : స్కూల్ గేమ్స్ ఎంపికలో నియోజకవర్గ స్థాయి లో బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్ అయోధ్యరామ పురం విద్యార్థులు ఖో ఖో , కబడి ఆటల్లో ప్రతిభ చూపి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు స్కూల్ హెడ్మాస్టర్ తోటకూర సాయి రామకృష్ణ మంగళవారం తెలిపారు. అండర్ 14 విభాగం ఖోఖోలో ఎం శివ, గౌతం, కామేష్, ఖో ఖో అండర్ 17 విభాగంలో జి రాకేషీ ఎంపిక అయ్యారు. అదేవిధంగా కబాడి అండర్ 14లో డి రంజిత్, అండర్ 17 విభాగంలో కే అభి రామ్, కార్తీక్ రెడ్డి, సాయి సత్య, మనోజ్, సూర్యలు ఏంపికి అయ్యారు. అథ్లెటిక్ అండర్ 14లో 400 మీ పరుగు పోటీల్లో ఆంజినేయరెడ్డి తృతీయ స్థానం పొందారు. తమ స్కూల్ నుండి మొత్తం 11మంది ఎంపిక అయినట్లు హెచ్ఎం తెలిపారు. వీర్కిపాఠశాల పూర్వ విద్యార్థులు జి రవి, ఎన్ఐఎస్ కోచ్, ఖోఖోకి, టి అజయ్ కుమార్ కబాడికి విశ్రాంత ఉపాధ్యాయులు తాళ్లూరి వైకుంఠం ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చి నట్లు ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు వి రాజు, జి గోవిందు తదితరులు అభినందనలు తెలిపారు.

వరద భాదితులకు రూ. 95 లక్షల సాయం



విశాలాంధ్ర – కైకలూరు : విజయవాడ వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి కైకలూరు నియో జకవర్గం తరపున సేకరించిన విరాళాలు మొత్తం రూ.95 లక్షల చెక్కును రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడుకి అందజే సారు. ఈ సందర్భంగా కైకలూరు నియోజక వర్గ శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గంలో వరద బాధితులకు విరాళాలు ఇచ్చిన వారికి, విరాళాలు సేకరణకు సహకరించిన దాతలు అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

నిబద్ధత కలిగిన నాయకుడు తలారి వెంకట్రావు

విశాలాంధ్ర – కొవ్వూరు : పార్టీ పట్ల నిబద్ధతను కలిగి నాయ కులు పట్ల విశ్వాసనీ యతతో ప్రజలకు మేలు చేయాలనే అంకిత భావం కలిగిన నాయకుడు తలారి వెంకట్రావు అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తూర్పుగోదావరి జిల్లా యువ నాయకులు మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కొవ్వూరు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే తెల్లారి వెంకట్రావు పుట్టినరోజు వేడుక లు కొవ్వూరు పట్టణంలోని వైసీపీ నూతన కార్యాలయంలో కొవ్వూరు నియోజక వర్గం వైసీపీ శ్రేణుల మధ్య ఘనంగా జరి గింది. ఈ సందర్భంగా జక్కంపూడి రాజా మాట్లాడుతూ శాసనసభ్యులుగా తలారి వెంకట్రావు సేవలు ఘన నియమైనవని అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ కార్యక్రమాలపై ఏ పిలుపునిచ్చిన మొదటి స్థానంలో తలారి వెంకట్రావు ఉండేవారని తెలిపారు. ఈ కార్యక్రమం లో తూర్పుగోదావరి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులు చెల్లిబోయిన వేణుగోపాలకృష్ణ, రాజమండ్రి పార్లమెంటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ గూడూరి శ్రీనివాస్, కొవ్వూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శ్రీలేఖ, కొవ్వూరు మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్న కుమారి, వైసీపీ అధ్యక్షులు భాస్కరరావు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు